
https://www.sreechakranews.com

# శ్రీచక్ర



సంపుటి 7 | సంచిక 296 | కర్నూలు | శుక్రవారం, 08 మార్చి 2024

SREECHAKRA TELUGU DAILY

పేజీలు 13 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad

# చంద్రబాబు పేరు చెబితే..
# మోసాలు, వంచనలే



- మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేసిన వ్యక్తి చంద్రబాబు
- చంద్రబాబను నమ్మడమంటే కాటేసే పామును నమ్మడమే
- వివాహ వ్యవస్థకే మచ్చగా దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్
- కార్లను మార్చినట్లు భార్యలను మార్చేస్తాడు
- అనకాపల్లి సభలో ఏకిపారేసిన సిఎం జగన్
- చేసిన మంచిని గుర్తుంచుకోవాలని మహిళలకు వినతి

**అనకాపల్లి, మార్చి7(శ్రీచక్ర) :**

చంద్రబాబు పేరు చెబితే మోసాలు, వంచనలే గుర్తొస్తాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దుయ్యబట్టారు. చంద్రబాబు పేరు చెబితే పొదుపు సంఘాలకు చేసిన దగా గుర్తొస్తుందన్నారు. దత్తపుత్రుడి పేరు చెబితే వివాహ వ్యవస్థకే మచ్చగా గుర్తొస్తాడు. కార్లను మార్చినట్లు భార్యలను మార్చేస్తాడంటూ పవన్ కళ్యాణ్‌పై సీఎం ధ్వజమెత్తారు. వీరిద్దరూ కలిసి 2014లో వాగ్దానాలు ఇచ్చి మోసం చేశారు. బ్యాంకుల్లో పెట్టిన బంగారం విడిపిస్తానంటూ దగా చేశారంటూ సీఎం జగన్ నిప్పులు చెరిగారు.

2



## మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి రాజీనామా

- అనూహ్య నిర్ణయం తీసుకున్న పద్మ

**అమరావతి,మార్చి7(శ్రీచక్ర):**



ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలు చాలా వేగంగా మారుతున్నాయి. నోటిఫికేషన్ రాకుండానే ఊహించని మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ అనూహ్యంగా రాజీనామా చేశారు. అసలు ఆమె ఎందుకు రాజీనామా చేశారు. దీని వెనుకు ఉన్న రాజకీయ కారణమేంటనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఊపందుకుంది. జగన్‌కు అత్యంత నమ్మకమైన వైసీపీ నేతల్లో వాసిరెడ్డి పద్మ ఒకరు. అందుకే అధికారంలోకి వచ్చిన వెంటనే ఆమెను మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా చేశారు. ఆమె ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేయాలని భావించినప్పటికీ సమీకరణాలతో ఆమెకు టికెట్ దక్కలేదు. దీంతో ఈ పదవిని జగన్ అప్పగించారు. హిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రభుత్వంపై ఈగ వాలనీయకుండా చూసుకున్నారు. ప్రభుత్వానికి మహిళలకు మధ్య వారధిలా నిలిచారు. మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రాలు, దిశ చట్టం గురించి విస్తృతంగా ప్రచారం కల్పించారు. మహిళా కోటాలో ఈసారి వైసీపీ టికెట్ తనకు వస్తుందని చాలా బలంగా నమ్మారు వాసిరెడ్డి పద్మ. మైలవరం, జగ్గయ్యపేట రెండింటిలో ఏదో ఒక చోట నుంచి తనకు టికెట్ వస్తుందని కూడా ఆశించారు. కానీ సమీకరణాలు, ఇతర కారణాలతో ఆమెకు టికెట్ ఇవ్వలేకపోయారు. దీనిపై కాస్త నొచ్చుకున్నట్టు కూడా తెలుస్తోంది. అయితే తన రాజీనామాకు పార్టీ టికెట్‌కు సంబంధం లేదని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి వైసీపీ ప్రభుత్వం వచ్చేందుకు, జగన్‌ను రెండోసారి సీఎంగా చేసేందుకే రాజీనామా చేసినట్టు వాసిరెడ్డి పద్మ చెబుతున్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనలేమని.. అందుకే ఆ పదవికి రాజీనామా చేస్తున్నట్టు చెబుతున్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలతో మమేకం కావాలన్నా... ప్రత్యర్థులు చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇవ్వాలన్నా పార్టీ వేదికే అందుకు కరెక్ట్‌గా వాసిరెడ్డి పద్మ భావిస్తున్నారు.

## ప్రజల వద్దకు పాలనలో వలంటీర్ల కృషి

- మంత్రి మంత్రి ఆర్‌కే రోజా ప్రశంసలు

**చిత్తూరు, మార్చి7(శ్రీచక్ర):**

ప్రజల వద్దకే పాలన వాలంటరీ వ్యవస్థ ద్వారా సాధ్యమైందని మంత్రి రోజా అన్నారు. సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కారం చూపించే విధంగా వాలంటరీ వ్యవస్థ పనిచేస్తుందని ప్రశంసించారు. రోజుల తరబడి పెన్షన్ కోసం ఎదురుచూసే రోజులు పోయాయని.. ప్రతినెల ఒకటో తేదిన ఉదయానికే వాలంటీర్లు పెన్షన్ అందిస్తున్నారని తెలిపారు. పూత్తురు రూరల్ పరమేశ్వర మంగళం, తిరుమల కుప్పంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా, సచివాలయం, వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలను మంత్రి రోజా గురువారం ప్రారంభించారు. మండల స్థాయికే వెళ్లే పని లేకుండా ఇంటి వద్దే వాలంటీర్ల ద్వారా సమస్యకు పరిష్కారం అందుతోందని మంత్రి రోజా అన్నారు.

## పదేళ్లుగా మనలను గొర్రెలుగా మార్చారు




- ప్రత్యేకమోదాపై పోరాడకుండా ఏమార్చారు
- చంద్రబాబు, జగన్ ఇద్దరూ మోసగాళ్లే
- హోదావచ్చివుంటే ఏపీ ఎప్పుడో అభివృద్ధి అయ్యేది
- మోడీ కేడిలా ఏపీని మోసం చేశారు
- ఇక సింహాల్లో పోరాడితేనే హోదా సాధ్యం
- కాంగ్రెస్ మాత్రమే దీన్ని సాకారం చేయగలదు
- పార్టీ ఆందోళనా కార్యక్రమంలో షర్మిల పిలుపు

2

# టీడీపీ-జనసేన మరో అడుగు



- 17న చిలకలూరిపేటలో భారీ సభ
- ఉమ్మడి మేనిఫెస్టో ప్రకటన చేస్తామని వెల్లడి

**అమరావతి, మార్చి7(శ్రీచక్ర):**

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల వేడి మరింత తీవ్ర స్థాయికి వెళ్తోంది. ఇప్పటికే అభ్యర్థుల ప్రకటనతో ముందంజలో ఉన్న టీడీపీ జనసేన ఇప్పుడు మేనిఫెస్టోపై ఫోకస్ పెట్టింది. బుధవారం సమావేశమైన టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ చర్చల్లో భాగంగా మేనిఫెస్టోపై కూడా ఓ నిర్ణయానికి వచ్చారు. టీడీపీ, జనసేన కూటమి ఉమ్మడి మేనిఫెస్టో ఈనెల 17న విడుదల చేయాలని నిర్ణయంచారు. ఇరు పార్టీల అధినేతల సూచనలతో సమావేశమైన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ గురువారం ఉదయం సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. చిలకలూరిపేటలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి అందులో ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేయాలని నిర్ణయించారు. టీడీపీ జనసేన ఉమ్మడిగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన అచ్చెన్నాయుడు...ఐదేళ్లు రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తు కోసమే టీడీపీ - జనసేన పొత్తు పెట్టుకున్నాయని వెల్లడించారు. అభ్యర్థుల ప్రకటన తర్వాత రెండు పార్టీల మధ్య తగాదాలు పెట్టాలని వైసీపీ ప్రయత్నించిందని అవి వర్కౌట్ కాలేదన్నారు. ఈ నెల 17 న చిలకలూరిపేటలో భారీ సభ నిర్వహణకు రెండు పార్టీల నిర్ణయించినట్టు తెలిపారు. ఉమ్మడి మేనిఫెస్టోతో పాటు భవిష్యత్ ప్రణాళికను అదే రోజు వివరిస్తామన్నారు. చరిత్ర సృష్టించేలా 10 లక్షల మందితో చిలకలూరిపేటలో సభ నిర్వహిస్తామని అచ్చన్నాయుడు అన్నారు. అనంతరం మాట్లాడిన నాదెండ్ల మనోహర్... చిలకలూరిపేట సభలో అందరూ భాగస్వామ్యం కావాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. వివిధ స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేసి సభను విజయవంతం చేస్తామన్నారు. సూపర్ 6 నినాదంతో అభివృద్ధి లక్ష్యంతో ముందుకెళ్తున్నా మమని తెలిపారు. పవన్ కళ్యాణ్ భద్రతా సిబ్బంది, జనసేన టీంలను పోలీసులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్షాలను భయపెట్టాలని ప్రయత్నం చేస్తే అది సఫలం కాదన్నారు. టీడీపీ-జనసేన ఉమ్మడి ప్రయాణం ముమ్మాటికీ రాష్ట్రం.. ప్రజలకోసమే అని నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఈనెల 17న ఇరుపార్టీలు చిలకలూరిపేటలో నిర్వహించబోయే ఉమ్మడి బహిరంగసభ నిజంగా చరిత్ర సృష్టిస్తుందన్నారు. టీడీపీ - జనసేన ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలకు జరిగే మేలు ఏమిటో ఆ సభలోనే పవన్ కల్యాణ్ ప్రకటిస్తారన్నారు. జనసైనికులు, వీరమహిళలు ఏ విధంగా సభను విజయవంతం చేయాలో ఆలోచించుకొని, ఎవరికివారు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. ప్రతి గ్రామం నుంచి ప్రజలు స్వచ్ఛందంగా సభకు తరలివచ్చేలా జనసైనికులు పట్టుదలగా పని చేయాలన్నారు.

## ఉక్రెయిన్‌పై క్షిపణిదాడి

### తృటిలో తప్పించుకున్న ఇరు దేశాధినేతలు

**న్యూఢిల్లీ, మార్చి7(శ్రీచక్ర):**

రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం మొదలై గత నెల నాటికి రెండు సంవత్సరాలు పూర్తయ్యింది. అయినా కూడా పలు దేశాల నేతలు ప్రయత్నాలు చేసినా కూడా ఇప్పటి వరకు ఈ దేశాల మధ్య శాంతి నెలకొనలేదు. ఇప్పటికీ యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలోనే ఉక్రేనియన్ అధ్యక్షుడు జెలెన్స్కీ, గ్రీస్ ప్రధాన మంత్రి కిరియాకోస్ను కలిసేందుకు వెళ్లిన సమయంలో మరో ఎటాక్ జరిగింది. అయితే అతని కాన్వాయ్ అతి సమీపంలోనే రష్యా క్షిపణిచే దాడి జరుగగా ఇద్దరు దేశాల నేతలు తృటిలో తప్పించుకున్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ గ్రీక్ ఎంబసీకి చేరుకున్నప్పుడు 100 మీటర్ల దూరంలో రష్యన్ క్షిపణి దాడి జరిగిందని తెలుస్తోంది. ఆ క్రమంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ స్వల్పంగా తప్పించుకున్నట్లు చెబుతున్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత జెలెన్స్కీకి అతి సమీపంలో క్షిపణి దాడి జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ ఘటన చాలా నష్టాన్ని కలిగించిందని తనకు తెలుసని జెలెన్స్కీఈ ఘటన తర్వాత అన్నారు. తన దగ్గర ఇంకా అన్ని వివరాలు లేవని, కానీ చాలా మంది మరణించారని వెల్లడించారు. మనం ముందుగా మనల్ని మనం రక్షించుకోవాలని అన్నారు. దానికి ఉత్తమ మార్గం బలమైన వాయు రక్షణ వ్యవస్థను కల్గి ఉండటమేనని చెప్పారు. అంతేకాదు రష్యా ఇంతకుముందు కూడా చాలాసార్లు ఒడెస్సాను లక్ష్యంగా చేసుకుంది.

# చంద్రబాబు పేరు చెబితే మోసాలు, వంచనలే


- మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేసిన వ్యక్తి చంద్రబాబు
- చంద్రబాబును నమ్మడమంటే కాటేసే పామును నమ్మడమే
- వివాహ వ్యవస్థకే మచ్చగా దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్
- కార్లను మార్చినట్లు భార్యలను మార్చేస్తాడు
- అనకాపల్లి సభలో ఏకిపారేసిన సిఎం జగన్
- చేసిన మంచిని గుర్తుంచుకోవాలని మహిళలకు వినతి

అనకాపల్లి, మార్చి7(శ్రీచక్ర):

చంద్రబాబు పేరు చెబితే మోసాలు, వంచనలే గుర్తొస్తాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి దుయ్యబట్టారు. చంద్రబాబు పేరు చెబితే పొదుపు సంఘాలకు చేసిన దగా గుర్తొస్తుందన్నారు. దత్తపుత్రుడి పేరు చెబితే వివాహ వ్యవస్థకే మచ్చగా గుర్తొస్తాడు. కార్లను మార్చినట్లు భార్యలను మార్చేస్తాడంటూ పవన్ కళ్యాణ్పై సీఎం ధ్వజమెత్తారు. వీరిద్దరూ కలిసి 2014లో వాగ్దానాలు ఇచ్చి మోసం చేశారు. బ్యాంకుల్లో పెట్టిన బంగారం విడిపిస్తానంటూ దగా చేశారంటూ సీఎం జగన్ నిప్పులు చెరిగారు. 2014లో ఒక్క వాగ్దానం అయినా చంద్రబాబు అమలు చేశాడా?. మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేసిన వ్యక్తి చంద్రబాబు. పండంటి బిడ్డ పథకం పేరుతో మోసం చేశారు. కాల్మనీ సెక్స్ రాకెట్ను నడిపించిన ప్రభుత్వం చంద్రబాబుది. చంద్రబాబును నమ్మడం అంటే కాటేసే పామును నమ్మడమే. వీరిని నమ్మడం అంటే తినేసే పులిని ఇంటికి తెచ్చుకోవడమే. చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చే పథకం ఒక్కటీ లేదు. ఎన్నికలు వచ్చినప్పుడే చంద్రబాబుకు బీసీలు గుర్తొస్తారు. బీసీలకు చంద్రబాబు చేసింది సున్నా రాబోయే రోజుల్లో మరిన్ని అబద్దాలు చెబుతారు. కేజీ బంగారం, ప్రతీ ఇంటికీ బెంజ్కారు ఇస్తామంటారు. చంద్రబాబు, దత్త పుత్రుడు కలిసి మేనిఫెస్టో పేరుతో మోసం చేస్తారు. రాబోయే రోజుల్లో మరిన్ని అబద్దాలు చెబుతారని అంటూ సీఎం ధ్వజమెత్తారు. అనకాపల్లి జిల్లా పిసినికాడలో 'వైఎస్సార్ చేయూత' నాలుగో విడత నిధులను బటన్ నొక్కి సీఎం జగన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం బహిరంగ సభలో మాట్లాడుతూ ఈ చిక్కటి చిరునవ్వుల మధ్య నా అక్కచె÷-లలెమ్మల ప్రేమానురాగాలు, ఆప్యాయతల మధ్య ఈరోజు ఒక మంచి కార్యక్రమం జరుపుతున్నాం. అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ముందు రోజున నా అక్కచెల్లెమ్మల ఆత్మగౌరవానికి, ఆర్థిక సాధికారతకు అత్యధిక ప్రాధాన్యమిస్తూ ఈ 58 నెలల పరిపాలనలో ప్రతి అడుగూ నా అక్కచె÷-లలెమ్మలకు తోడుగా ఉంటూ ఈరోజు ఆ అడుగుల్లో భాగంగా వైయస్సార్ చేయూత కార్యక్రమాన్ని మీ అందరిక సమక్షంలో అనకాపల్లి నుంచి శ్రీకారం చుడుతున్నాం. భారతదేశ చరిత్రలోనే, ఉన్న 28 రాష్ట్రాల్లో అక్కచెల్లెమ్మల సాధికారత పట్ల ఇంతటి చిత్తశుద్ధి చూపించిన ప్రభుత్వం దేశంలోనే ఎక్కడా లేదు. ఒక్క మీ బిడ్డ ప్రభుత్వం అని చెప్పడానికి గర్వపడుతున్నానని అన్నారు.మహిళా పక్షపాత ప్రభుత్వంగా, ఆ పదానికి అర్థం చెబుతూ ఈ 58 నెలల పాలన తర్వాత వైయస్సార్ చేయూత కార్యక్రమం 4వ విడత నిధుల్ని 45-60 సంవత్సరాల మధ్య వయసున్న నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అక్కచెల్లెమ్మలకు అందించే ఈ కార్యక్రమానికి మరో 14 రోజులపాటు ఒక పండుగ వాతావరణంలో ప్రజా ప్రతినిధులందరూ పాలు పంచుకుంటూ మంచి చేసే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుంది ఈ కార్యక్రమంలో జరిగిన మంచి, వారి జీవితాలు ఎలా బాగుపడ్డాయి అన్న కథలు ప్రతి సచివాలయంలో, ప్రతి మండలంలో ప్రతి ఒక్కరూ చర్చించుకొనేలా, స్ఫూర్తిదాయకమయ్యేలా పండుగ వాతావరణంలో ప్రతి ఒక్కరు మైకు పట్టుకుని మాట్లాడాలని కోరుతున్నానని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా కనీసం ఆలోచన చేయడానికి కూడా ధైర్యం చేయలేదు. నా అక్కచెల్లెమ్మల చేతుల్లో ఏ డబ్బు పెట్టినా కూడా ఆ కుటుంబాలన్నీ బాగుపడతాయని మనస్ఫూర్తిగా వారి గురించి ఆలోచన చేసి,క్రమం తప్పకుండా ప్రతి ఏటా రూ.18750 చేతిలో పెడుతూ, నాలుగేళ్లలో ఏకంగా 75000 ఆర్థిక సాయం చేస్తానని మాట ఇచ్చాను. ఇదే జిల్లా మాడుగుల నియోజకవర్గం, కె.కోటపాడులో ఇదే చేయూత అనే కార్యక్రమం గురించి చెప్పా. ఈరోజు చెప్పిన ఆ మాటను నెరవేర్చుకుంటూ మొత్తం నాలుగో విడత కూడా 75 వేలుగా ఇచ్చే కార్యక్రమానికి ఇదే అనకాపల్లి జిల్లాలోనే చేస్తున్నామని చెప్పడానికి సంతోషపడుతున్నానని జగన్ అన్నారు. ఒక్క వైయస్సార్ చేయూత ద్వారా ఏకంగా 75000 పెట్టినట్లయింది. వైఎస్సార్ చేయూత అనే ఒక్క పథకం ద్వారా ఈ 58 నెలల కాలంలోనే 33,14,916 మంది నా అక్కచె÷-లలెమ్మలకు మొత్తంగా రూ.19,189 కోట్లు నేరుగా ఖాతాల్లోకి పంపించినట్లయింది. ఎక్కడా లంచాలు లేవు, ఎక్కడా వివక్ష లేదు. నేరుగా మీ బిడ్డ బటన్ నొక్కుతున్నాడు. నా అక్కచె÷-లలెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి నేరుగా డబ్బులు వెళ్తున్నాయి. నా అక్కచె÷-లలెమ్మలకు ఒక మంచి తమ్ముడిగా, మంచి అన్నగా దేవుడు నాకు ఇంత గొప్ప అవకాశం ఇచ్చినందుకు దేవుడికి రుణపడి ఉంటాను. ఈ చేయూత పథకం ద్వారా మొత్తం 33,14,906 మంది నా అక్కచెల్లెమ్మలకు ప్రయోజనం పొందితే, వారిలో నవరత్నాల పథకాల ద్వారా ఇదే అక్కచెల్లెమ్మలు మరో రూ.29,588 వేల కోట్లు లబ్ధి పొందారు. ప్రతి అడుగూ కూడా మీ బిడ్డ ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వంగా, వాళ్ల కుటుంబాలకు మంచి జరగాలని ఈ 58 నెలల కాలంలో ఆలోచన చేస్తూ విద్యాపరంగా, ఆర్థికపరంగా, సామాజిక పరంగా, రాజకీయ పరంగా, జెండర్ పరంగా, భద్రతపరంగా వారందరి సాధికారత లక్ష్యంగా గొప్పగా అడుగులు వేశాం అని అన్నారు. వారు బాగుండాలని రాజకీయ సాధికారత కల్పిస్తూ, నామినేషన్ పోస్టులు, కాంట్రాక్టులు, 50 శాతం చట్టం చేసి ఇచ్చిన తొలి ప్రభుత్వం మీ బిడ్డ ప్రభుత్వం. మంచి అన్నగా, తమ్ముడిగా స్కూళ్ల రూపురేఖలు మీ బిడ్డ మారుస్తాడు. అమ్మ ఒడి అనే పథకం తీసుకొచ్చి ఏకంగా 53 లక్షల మంది తల్లులకు ప్రతి ఏటా రూ.15,000 ఇస్తూ అండగా నిలబడిన ప్రభుత్వం. గతంలో ఎన్నడూ జరగని విధంగా పూర్తి ఫీజులు కడుతూ, పిల్లల చదువులు ఇబ్బంది పడకూడదు, పెద్ద చదువులు చదవాలని, ఏ తల్లీదండ్రీ అప్పులపాలయ్యే పరిస్థితి రాకూడదు ..పిల్లల తలరాతలు మారుతాయనే ఆలోచన చేసి జగనన్న విద్యాదీవెనతో పూర్తి ఫీజురీయింబర్స్ మెంట్, జగనన్న వసతి దీవెనమొదలు కల్యాణమస్తు, షాదీ తోఫా వరకు ప్రతి పథకంలోనూ పిల్లలు బాగా చదవాలని, ప్రోత్సహిస్తూ ప్రతి రూపాయినీ అకౌంట్లలోకే నేరుగా జమ చేస్తూ తోడుగా నిలబడ్డ ప్రభుత్వం రాష్ట్రంలో ఎప్పుడూ జరగలేదన్నారు. సొంతిల్లు లేని పేదింటి అక్కచెల్లెమ్మల పేరుమీద కేవలం ఈ నాలుగు సంవత్సరాల్లోనే ఏకంగా 31 లక్షల ఇళ్ల స్థలాలు అందజేసిన ప్రభుత్వం కూడా మీ బిడ్డ ప్రభుత్వమే. ఇందులో 22 లక్షల ఇళ్లు నిర్మిస్తున్న ప్రభుత్వం కూడా దేశ చరిత్రలో ఎప్పుడూ జరగని విశేషం అన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో ఇలా ఇళ్ల స్థలాలుగా కనీసం ఒక్కరికంటే ఒక్కరికైనా ఒక్క సెంటైనా ఇచ్చింది సున్నా. కట్టింది అరకొర ఇళ్లు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయంలో ఓ మహిళా పోలీసును, నా అక్కచె÷-లలెమ్మలకోసం నియమించాం. ఒక దిశ యాప్, దిశ పోలీస్ స్టేషన్లు, దిశ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు.. ఇలా వ్యవస్థ నెలకొల్పింది మీ బిడ్డ ప్రభుత్వమే. లక్షాధికారులైన మహిళల జాబితాలో భారతదేశంలోనే ఆంధ్రరాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని ఈ మధ్య కాలంలో కేంద్ర ప్రభుత్వ గణాంకాలు కూడా చెబుతున్నాయి. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీనీ ఏకంగా 99 శాతం హామీలను అమలు చేసి ఆశీస్సులు కోరుతున్న ప్రభుత్వం ఎక్కడైనా ఉందంటే మీ బిడ్డ ప్రభుత్వం మాత్రమే అని జగన్ అన్నారు. రేపు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు చేస్తున్న ఈ కార్యక్రమం మహిళా పక్షపాత ప్రభుత్వంగా ఈ 58 నెలల్లో ఏం చేశామో మీ అందరి ముందూ ఉంచడం జరిగింది. ఇదీ మీ ప్రభుత్వం అన్నది ఎప్పుడూ గుర్తుపెట్టుకోమని అడుగుతున్నా అని అన్నారు. చంద్రబాబు దత్తపుత్రుడు ఇద్దరూ కలిసి పోజులు ఇస్తూ మేనిఫెస్టో మీ ఇంటికి పంపిస్తారు. ఎవరి వల్ల మంచి జరిగింది, ఎవరు మంచి చేస్తారు, ఎవరు మాట మీద నిలబడతారు, ఎవరికి విశ్వసనీయత ఉంది అన్నది మాత్రం మర్చిపోవద్దని మీ అందరికీ తెలియజేస్తున్నా అని జగన్ తెలిపారు.

# దేశానికి గర్వకారణం మహిళా క్రీడాకారులు






- భారత కీర్తిపతాకను రెపరెపలాడించి వారెందరో
- వారికి మరింత ప్రోత్సాహం దక్కాలి

హైదరాబాద్, మార్చి7(శ్రీచక్ర):

క్రీడారంగంలో మెరుపులు పూయిస్తున్న ఎందరో మహిళా క్రీడాకారులు భారత కీర్తిపతాకాన్ని ఆకాశంలో ఎగురవేశారు. సానియా మీర్జా,సైనా నెహ్వాల్, పివి సింధు, మేరీ కోమ్,స్మృతి మందాన వంటి వారు ప్రస్తుత సమాజంలో ఇంకా తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు. వారు క్రీడారంగంలో చేస్తున్న కృషి భారత ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది. క్రికెట్లో కూడా తమకు ఎదురు లేదని చూపుతున్నారు.ఇందులో తెలుగమ్మాయి పివి సింధు ఎన్నో అద్భుతాలతో రాణించి పద్మశ్రీని దక్కించుకుంది. ప్రపంచ ఛాంపియన్షిప్లో స్వర్ణంతో మెరిసిన పి.వి.సింధు కృషి అభినందనీయం. ఆమె ఎలాంటి ప్రోత్సాహం లేకుండానే రాకెట్ పట్టి ఎంతో కఠిన దీక్షతో ఈ దశకు చేరుకుంది.ఈ యజ్ఞంలో ఆమె ఎక్కడా తడబాటుకు గురికాకుండా, ఆత్మస్థయిర్యం కోల్పోకుండా అప్రతిహతంగా ముందుకు సాగిన తీరు అభినందనీయం. ఇంతటి ఘనకీర్తి సాధించడానికి వ్యక్తిగతంగా ఆమె కష్టపడితే ఆమె కష్టానికి తల్లిదండ్రు లు, కోచ్ పుల్లెల గోపీచంద్ తోడ్పడ్డారు. అయితే ఆర్థికంగా కూడా ఆమె ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆరుసార్లు ప్రపంచ చాంపియన్షిప్లో పోటీపడినా స్వర్ణం గెలవడం సింధుకు మరచిపోలేని అనుభూతిగా మిగిలింది.గతంలో వరుసగా రెండేళ్లు సెమీ ఫైనల్ చేరి కాంస్య పతకాలతోనే సరిపెట్టుకుని, ఆ తర్వాత వరుసగా రెండేళ్లు ఫైనల్ చేరినా రజత పతకానికే పరిమితమైంది. పక్కా ప్రణాళికతో సిద్ధమై అనుకున్నది సాధించి, విశ్వకిరీటాన్ని అందుకొన్న తొలి భారత క్రీడాకారిణిగా గణుతి కెక్కింది. 'రియో'తో మొదలైన జోరును ఇంకా కొనసాగిస్తున్న సింధు ప్రపంచ టోర్నీ స్వర్ణంతో తన స్థాయిని మరింత పెంచుకుంది. నిజానికి రియోలో ఒలంపిక్స్లో సింధు రజత పతకం, సాక్షి కంచు పతకం సంపాదించడంతో భారత్ పరువు నిలిపారు. అయితే ఒలంపిక్స్ పట్టికలో మనం ఎప్పుడూ కింది నుంచి ఫస్ట్ ఉండడానికి ప్రయత్నిస్తున్నాం. సింధులాంటి వారు పతకాలు సాధించారంటే అందులో ప్రభుత్వాల ఘనకార్యం ఏమీ లేదు. వారు తమ సొంతంగా ఆట నేర్చుకుని మన పరువును నిలబెట్టేందుకు ప్రయత్నించారు. నిజానికి ముందునుంచే ప్రభుత్వాలు వీరిని ప్రోత్సహించి ఉంటే బంగారు కొండల్లా మెరిసేవారు. బేటీ బచావో..బేటీ పడావో నినాదంగా మారరాదు. సింధును స్ఫూర్తిగా తీసుకుని ఆడపిల్లలకు ప్రత్యేక శిక్షణ ఇప్పించాలి. ఆడపిల్లల క్రీడలకు, విద్యకు ఉచిత సౌకర్యాలు, మినహాయింపులు ఇవ్వాలి. అలా చేయడం ద్వారా సింధు లాంటి ఎందరినో తయారు చేసుకోవాలి. సింధు సాధించిన విజయంతో దేశంలో బ్యాడ్మింటన్కు మరింత ఊపు వస్తుందనడంలో సందేహం లేదు. సింధు గెలిచిన స్వర్ణపతకం దేశంలో షటిల్ విప్లవానికే కాకుండా క్రీడా విప్లవానికి, ప్రభుత్వాలు కళ్లు తెరవడానికి తెరతీయాలని కోరుకుందాం. సైనాకు తోడు సింధు, కశ్యప్, జ్వాల, అశ్విని లాంటి క్రీడాకారిణులు కూడా ప్రపంచ స్థాయికి ఎదగడంతో రాకెట్కు మరింత ఊపొచ్చింది. ఇప్పటిదాకా భారత బ్యాడ్మింటన్లో సాధించిన పురోగతి అంతా ఒక ఎత్తయితే.. సింధు స్వర్ణం గెలవడం మరో ఎత్తు. ఇకపోతే స్మృతి మంధానలాంటి వారుక్రికెట్లో అత్యున్నత స్థాయికి చేరారు. అన్నింటికిమించి కరణం మల్లేశ్వరి ఢిల్లీ స్పోర్ట్స్ వర్సిటీ విసి కావడం గర్వకారణం. అలా అన్ని ప్రభుత్వాలు కూడాక్రీడాకారులను ప్రోత్సహించేలా నిర్ణయాలు ఉండాలి.

# పదేళ్లుగా మనలను గొర్రెలుగా మార్చారు

- ప్రత్యేకమోదాపై పోరాడకుండా ఏమార్చారు
- చంద్రబాబు, జగన్ ఇద్దరూ మోసగాళ్లే
- హోదావచ్చివుంటే ఏపీ ఎప్పడో అభివృద్ధి అయ్యేది
- మోడీ కేడిలా ఏపీని మోసం చేశారు
- ఇక సింహాల్లో పోరాడితేనే హోదా సాధ్యం
- కాంగ్రెస్ మాత్రమే దీన్ని సాకారం చేయగలదు
- పార్టీ ఆందోళనా కార్యక్రమంలో షర్మిల పిలుపు

విజయవాడ, మార్చి7(శ్రీచక్ర):

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఊపిరి లాంటిది. ఈ విషయంలో తల్లి లాంటి ఏపీని జగన్ వెన్నుపోటు పొడిచారని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ప్రతిపక్ష నేతగా నిరాహార దీక్షలు చేశారు. మూకుమ్మడి రాజీనామాలు చేద్దామన్నారు. సీఎం అయ్యాక ఆ పార్టీ నుంచి ఒక్కరైనా రాజీనామా చేశారా? ఒక్కటైనా నిజమైన పోరాటం చేశారా? అని సూటిగా ప్రశ్నించారు. ప్రత్యేక హోదా కోసం పోరాటం చేస్తానని వైఎస్ షర్మిల ప్రకటించారు. రాష్ట్రం విడిపోయి పదేళ్లు అవుతున్నా హోదా రాలేదన్నారు. పదేళ్ల నుంచి ఆంధ్రవారిని అధికార పార్టీలు గొర్రెలను చేశారని షర్మిల ధ్వజమెత్తారు. హోదా కోసం సింహాల మాదిరిగా ఉద్యమించాల్సిన సమయం వచ్చిందన్నారు. హోదా గురించి తలచుకొని షర్మిల కన్నీటి పర్యంతం అయ్యారు. 'గత పదేళ్ల నుంచి హోదా ఊసే లేదు. హోదా అంటే ఏంటోనని వింతగా చూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ కోసం ప్రత్యేక హోదా ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఉద్యమించాలని నిర్ణయించు కుంది. ప్రత్యేక హోదా ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడకుంటే హోదా రాదు. 10 ఏళ్లలో ఏ ఒక్కరూ పోరాటం చేయలేదు. ప్రత్యేక హోదా - ఆంధ్రుల హక్కు. ప్రజలు గొర్రెల లెక్క కాదు...సింహాల లెక్క బ్రతకాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పారు. గొర్రెలను బలి ఇస్తారు.. సింహాలను బలి ఇవ్వరు అన్నారు. హోదా విషయంలో 10 ఏళ్లు గొర్రెలు అయ్యాం. మొదటి 5 ఏళ్లు చంద్రబాబు గొర్రెలను చేశాడు. తర్వాత 5 ఏళ్లు జగన్ గొర్రెలను చేశాడు. ఇప్పుడు మనం గొర్రెలం కాదు సింహాలం. సింహాల మాదిరిగా పోరాటం చేయక పోతే హోదా రాదు. పోరాడితే పోయేది ఏమి లేదు..బానిస సంకెళ్లు తప్పా అని' షర్మిల విరుచుకుపడ్డారు. 'తాము ఇన్నాళ్లు మంచిగా ఉన్నది చాలు. అలా ఉంటే హోదా ఇచ్చారా ? మంచిగా ఉంటే పోలవరం కట్టారా? ఆంధ్రులను మోసం చేసిన ప్రధాని మోదీ ఒక డిఫాల్టర్. మోదీ ఒక కేడీ. హోదా వచ్చి ఉంటే మన రాష్ట్రం డెవలప్ అయ్యేది. హోదా వస్తే రూ.15 లక్షల కోట్లు వచ్చేవి. జగన్ అన్నకి అభివృద్ధి ధ్యాస లేదు. మాట ఇచ్చి మడత పెట్టిన ఘనత జగన్ది. జలయజ్ఞం కింద వైఎస్ఆర్ కట్టిన ప్రాజెక్ట్లకు దిక్కులేదు. వ్యక్తిగత రాజకీయాల కోసం ఏపీకి రాలేదు. రాజకీయాలు కావాలంటే 2019లో ఇక్కడ పార్టీ ఏర్పాటు చేసే వారం. హోదా సాధన, విభజన సమస్యల కోసం వచ్చా. రాహుల్ గాంధీ ఇచ్చిన మాటతో వైఎస్ఆర్ బిడ్డ ఆంధ్రలో అడుగు పెట్టింది. హోదాపై మొదటి సంతకం పెడతా అని హామీ ఇచ్చారు. అందుకే వచ్చా. హోదా లేకపోతే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి లేదు. హోదా రాకపోతే మన బిడ్డలకు ఉద్యోగాలు రావు. రాష్ట్రానికి భవిష్యత్ లేదు. ప్రత్యేక హోదా ఊపిరి అవుతుంది. ఊపిరి లేకుండా బ్రతక గలమా ? రాష్ట్రమంతా కాంగ్రెస్ శ్రేణులు ఉద్యమించాలి. హోదా సాధించే వరకు విశ్రమించేది లేదు అని' షర్మిల స్పష్టం చేశారు. బీజేపీకి రాష్ట్రంలో ఒక్క ఎంపీ లేరు .. ఒక్క ఎమ్మెల్యే లేరు. అయినా రాష్ట్రంలో బీజేపీ రాజ్యం ఎలుతుంది. జగన్ ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారు. జగన్ అధికారంలో ఉంటే బీజేపీ ఉన్నట్లే. హోదా వచ్చి ఉంటే వేల సంఖ్యలో పరిశ్రమలు వచ్చేవి. రాష్ట్ర విభజన జరిగి 10 ఏళ్లు దాటిన రాజధాని లేదు. హైదరాబాద్ 10 ఏళ్లు ఇస్తే అవసరం లేదని వచ్చారు. ఇక్కడ ఏం ఉద్ధరించారు. రాష్ట్రానికి సిగ్గు చేటు. ఇతర రాష్ట్రాల్లో అభివృద్ధి వేగంగా జరుగుతుంది. రాష్ట్రం మాత్రం 25 ఏళ్లు వెనక్కి వెళ్ళింది. ఆంధ్ర అభివృద్ధి నాది అని మోదీ హామీ ఇచ్చారు. ఏ ఒక్క హామీ సైతం నెరవేర్చలేదు అని' వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. వ్యక్తిగత కారణాల వల్ల తాను ఏపీ రాజకీయాల్లోకి అడుగుపెట్టలేదని వైఎస్ షర్మిల అన్నారు. అలా అనుకుంటే 2019లోనే ఇక్కడ అడుగు పెట్టేదాన్ని అని వ్యాఖ్యానించారు. పోరాడకపోతే ప్రత్యేక హోదా ఎప్పటికీ రాదన్నారు. ఈ క్రమంలో ఆమె భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు. 'హోదా మన బిడ్డల హక్కు.. దీన్ని ఎంతమంది పట్టించుకున్నారు? అది వచ్చి ఉంటే రాజధాని, పోలవరం మనం కట్టుకోలేమా? మన రాష్ట్రం ఎందుకు తక్కువగా ఉండాలి. ప్రత్యేక హోదా ఇస్తానన్న ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ. ఆయన మాటతోనే నేను ఏపీ రాజకీయాల్లో అడుగుపెట్టా అని షర్మిల అన్నారు.



# రాష్ట్రంలోనే మొట్టమొదటి పూర్తి స్థాయి క్యాన్సర్ హాస్పిటల్ కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఏర్పాటు





- **క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటుతో రాయలసీమ ప్రాంతానికి ముఖ్యంగా కర్నూల్ నగరానికి ఎంతో గర్వకారణం**
- **రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, శాసనసభ వ్యవహారాలు, వాణిజ్యపన్నుల నైపుణ్య అభివృద్ధి & శిక్షణ శాఖ మంత్రి జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్**

కర్నూలు, మార్చి 7(శ్రీచక్ర):

రాష్ట్రంలోనే మొట్టమొదటి పూర్తి స్థాయి క్యాన్సర్ హాస్పిటల్ కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, శాసనసభ వ్యవహారాలు, వాణిజ్యపన్నుల నైపుణ్య అభివృద్ధి %ు% శిక్షణ శాఖ మంత్రి జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో 120 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ను, 3 కోట్ల 46 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన 10 బెడెడ్ బర్న్స్ యూనిట్ ను, 3 కోట్ల 22 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన విద్యార్థుల పరీక్ష హాలు ను రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, శాసనసభ వ్యవహారాలు, వాణిజ్యపన్నుల నైపుణ్య అభివృద్ధి & శిక్షణ శాఖ మంత్రి/జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మాట్లాడుతూ ఈరోజు కర్నూలు నగరంలో స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ను ప్రారంభించుకోవడం జరిగిందని, ఇది రాష్ట్రంలోనే మొట్టమొదటి పూర్తి స్థాయి క్యాన్సర్ హాస్పిటల్ అని ఆర్థిక శాఖ మంత్రి పేర్కొన్నారు. ఎటువంటి సమస్యకైన ఉమ్మడి రాష్ట్రాలలో ప్రైవేట్ క్యాన్సర్ హాస్పిటల్ లు ఒమేగా లాంటివి ఉన్నాయో వాటిలో ఏ విధంగా అయితే ట్రీట్మెంట్ ఇస్తున్నారో అంతకంటే మెరుగైన పరికరాలతో పాటు, అన్ని రకాల స్పెషలిస్ట్ వైద్యులతో పాటు, సామాన్యుడు ట్రీట్మెంట్ పొందుటకు అవకాశం ఉందన్నారు. ఈ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్లోని పరికరాలలో ఒక లినియర్ ఎక్సిలేటర్ మాత్రమే 54 కోట్ల రూపాయలతో కొనుగోలు చేయడం జరిగిందని, ఈ పరికరం పెద్ద పెద్ద ఆసుపత్రులలో కూడా ఉండదన్నారు. అదే విధంగా అడ్వాన్స్ సిటి స్కాన్, ఎక్స్ రే స్కాన్, ఎం ఆర్ ఐ స్కాన్, బెడ్ స్కాన్, ఇటువంటి పరికరాలతో పాటు బొంబాయ్ లాంటి పెద్ద పెద్ద నగరాలలో ఉపయోగించే 3 డి థర్మాస్కోపిక్ చేయుటకు గాను ఉపయోగించే లాంత్రస్కోపిక్ పరికరం కూడా అందుబాటులో ఉందన్నారు. స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్లో 250 మంది వైద్యులు, సిబ్బంది పని చేస్తున్నారని, ఇందులో అన్ని రకాల సూపర్ స్పెషలిస్ట్ వైద్యులు ఉన్నారన్నారు. స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ నిర్మాణానికి 120 కోట్ల రూపాయలు ఖర్చు అయితే అందులో కేవలం పరికరాల కొరకు 84 కోట్ల రూపాయలు బిల్డింగ్ నిర్మాణానికి 36 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈ యొక్క క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ రాయలసీమ ప్రాంతానికి ముఖ్యంగా కర్నూల్ నగరానికి ఎంతో గర్వకారణం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కి, రాష్ట్ర ప్రభుత్వానికి వైద్యం పట్ల ఎంత ఆలోచన, చిత్తశుద్ధి ఉందనే విషయాన్ని దీన్నిబట్టి తెలుసుకోవచ్చునన్నారు.. కర్నూలు నగరంలో ఉన్న కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల, కర్నూల్ మెడికల్ కళాశాల చాలా పేరు ప్రఖ్యాతలు ఉన్న కళాశాలలని మన దేశంలోనే కాకుండా ఇతర దేశాలలో ఉన్న వైద్యులు కూడా మీరు ఏ కళాశాల నుండి వచ్చారంటే కర్నూల్ మెడికల్ కళాశాలని చాలా గొప్పగా చెప్పుకుంటారని పేర్కొన్నారు. కర్నూల్ యొక్క ప్రత్యేకత ఏమంటే రాయలసీమ ప్రాంతమే కాకుండా సగం మహబూబ్ నగర వాసులు కూడా ట్రీట్మెంట్ కొరకు ఇక్కడికే వస్తారన్నారు. స్వర్గీయ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉండడం అందులోను డాక్టర్ అవ్వడం అంతేకాకుండా వైద్యం పట్ల అవగాహన ఉండడంతో ఆరోగ్యశ్రీ అనే పథకాన్ని అమలు చేశారని అప్పటినుండి భారతదేశంలో వైద్య పరంగా చుసుకున్నట్లైతే అత్యుత్తమ పనితీరు కనపర్చిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒకటని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎన్ని మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేశారో అంతకంటే ఎక్కువ మెడికల్ కళాశాలలు మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కొత్త ఏర్పాటు చేశారన్నారు. అదే విధంగా నాడు నేడు కింద పీహెచ్సీలు, హెల్త్ సెంటర్లు, హాస్పిటల్ లు, మెడికల్ కళాశాలల రూపు రేఖలు మార్చడం జరిగిందన్నారు. 2019 సంవత్సరంలో మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 108 అంబులెన్స్ వ్యాన్లు టైర్లు, ట్యూబ్ లు పోయి మూలన పడిన పరిస్థితి ఉండేదని అటువంటి పరిస్థితి నుండి వందలు వందలుగా 104, 108 అంబులెన్స్లను తీసుకుని రావడం జరిగిందన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ యునైటెడ్ కింగ్డమ్ దేశం నుండి తీసుకొని రావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కాన్సెప్ట్ ద్వారా డాక్టర్ ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి ఏ ఇంట్లో ఎవరికి బ్లడ్ ప్రెజర్, డయాబెటిస్ లాంటి వ్యాధులు ఉన్నాయని వారి డేటా ఆసుపత్రిలో మ్యాప్ చేయడమే ఏ కాకుండా వారికి ఇంటి వద్దనే ట్రీట్మెంట్ ఇవ్వడంతో పాటు మందులను కూడా కొరియర్ ద్వారా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఆరోగ్యశ్రీ కింద 800, 900 రోగాలకు చికిత్స అందిస్తుంటే ఇప్పుడు మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏకంగా మూడు వేల రోగాలకు ఉచితంగా ఆరోగ్య శ్రీ కింద చికిత్స ఇవ్వడం జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి పేదవానికి ఉచితంగా వైద్యం అందించుటకు ఏ విధముగా పరిపాలన చేస్తున్నారనే విషయాన్ని దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చునన్నారు. 120 కోట్ల రూపాయలతో, 250 మంది వైద్య సిబ్బందితో స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ నెలకొల్పడం జరిగిందని, కర్నూల్ మెడికల్ కళాశాల ఆధునికరణకు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందని, కర్నూలు లో సిల్వర్ జూబ్లీ కాలేజ్ ఏర్పాటు చేయడం జరిగిందని, కర్నూలు కు గాజులదిన్నె ప్రాజెక్ట్ ఇంప్రూవ్మెంట్ జరిగిందని, కర్నూలు, నంద్యాల కు కలిసి నేషనల్ హైవేలు వచ్చాయని, కర్నూల్ నగరానికి 130 కోట్ల రూపాయలతో త్రాగు నీరు అగ్మెంటేషన్ పనులు చివరి దశకు చేరుకున్నాయని, కర్నూల్ నగరం వన్ టౌన్ ప్రాంతంలో 130 కోట్ల రూపాయలతో స్వేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులకి సాంక్షన్ అయ్యి టెండర్ పనులు కూడా పూర్తయి ప్రారంభించే దశలో ఉందని, కర్నూల్ నగరంలో 30 కోట్ల రూపాయలతో కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయం భవన నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయని వీటన్నిటిని అభివృద్ధి కాక ఇంకేమంటారని ఆర్థిక శాఖ మంత్రి ఎక్కడ అభివృద్ధి అని అడిగే వాళ్ళని ప్రశ్నించారు?? రెండు సంవత్సరాలు కరోనా తో ఇబ్బంది పడాల్సి వచ్చిందని, ఇప్పుడు కేవలం రెండున్నర సంవత్సరాలలో వైద్యం, విద్యా, ఇరిగేషన్ మీద ఇన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వారానికి ఒక ఇరిగేషన్ ప్రాజెక్ట్ ప్రారంభిస్తున్నారని ఆర్థిక శాఖ మంత్రి తెలిపారు. పరిశ్రమలలో గతంలో ఎప్పుడు లేనంతగా ఇన్వెస్ట్మెంట్లు వస్తున్నాయని, మొన్న వైజాగ్ లో స్కిల్ డెవలప్మెంట్ కి సంబంధించి భవిత అనే ప్రోగ్రాం ను ప్రారంభించడం జరిగిందని, మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో ఉండే ప్రతి ఒక్క టెక్నికల్ ఇన్స్టిట్యూట్ ప్రైవేట్ వారితో కోఆర్డినేట్ అయ్యి విద్యార్థులకు ఉచితంగా స్కిల్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుం దన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, ఎమ్మెల్సీ మధుసూదన్, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, కర్నూలు శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూల్ నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ,జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన రావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూల్ బర్జర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ మహిళ దినోత్సవా వేడుకలు

కర్నూలు, మార్చి 7(శ్రీచక్ర):




కర్నూల్ బర్జర్ పెయింట్స్ కార్యాలయం నందు మార్చి 8 వ తేదీన జాతీయ మహిళా దినోత్సవాల సందర్భంగా కార్యాలయ సిబ్బంది అయినా మహిళలతో కేక్ కటింగ్ చేయించారు ఈ కార్యక్రమంలో భాగంగా కర్నూల్ బర్జర్ పెయింట్స్ మేనేజర్ అడ్విన్ మరియు హరిప్రసాద్ గారు మాట్లా డుతూ మహిళలు ప్రపంచంలోనే అత్యధిక ఉన్నత స్థాయిలో మహిళలే ఉన్నారని అనేక పరిశ్రమలలో మహిళలదే పై చెయ్యి అని మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని మరియు ప్రతి రంగంలో మహిళలు ముందుకు వెళుతూ వారి శక్తికి మించి కష్టపడుతున్నారని తెలిపారు అందుకే సమాజంలో మహిళలను గౌరవంగా గుర్తిస్తారని మనం కూడా మనతో పని చేసే మహిళా సిబ్బందులను గౌరవప్రదంగా భావించాలని వారి ధైర్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని బట్టి వారిని మనం ప్రతి రంగంలో ప్రోత్సహించాలని తెలిపారు అందుకే నేటి సమాజానికి అమ్మ నుండి భార్య వరకు ప్రతి ఒక్కరిని మనం ప్రోత్సహించి ప్రతి రంగంలో వారిని ముందుకు వెళ్లేలా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా వారికి గిఫ్ట్ పంపిణీ చేశారు కార్యాలయ సిబ్బంది మేనేజర్ శ్రీధర్, అడ్విన్ రామకృష్ణ, మరియు హరిప్రసాద్ , షాకీర్, శిరీష, రెడ్డమ్మ, శ్వేత, అశోక్ రాము రవి మౌలాలి తదితరులు పాల్గొన్నారు.


# ఎమ్మెల్యే టికెట్ జనసేన తరుపున వాల్మీకి లక్ష్మన్నకు ఇవ్వాలి



పెద్దకడబూరు, మార్చి 7 (శ్రీచక్ర) :

మంత్రాలయం ఎమ్మెల్యే టికెట్ జనసేన – టీడీపీ కూటమిలో భాగంగా జనసేన ఇన్ చార్జ్ వాల్మీకి లక్ష్మన్నకు ఇవ్వాలని ఐక్య వాల్మీకి పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జగ్గాపురం ఈరన్న డిమాండ్ చేశారు. గురువారం పెద్దకడబూరు మండలం హెచ్ మురవణి గ్రామంలో వాల్మీకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గంలో దాదాపు 90 శాతం మంది బీసీలు ఉన్నారని, అందులో అత్యధికంగా వాల్మీకి బోయ ఓటర్లు ఉన్నారని గుర్తు చేశారు. మంత్రాలయం నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,06,000 మంది ఉన్నారని ఇందులో 1,10,000 మంది వాల్మీకి / బోయ ఓటర్లు ఉన్నారన్నారు. కర్నూలు పార్లమెంటులో 7 నియోజకవర్గాల్లో 5 లక్షల మంది వాల్మీకి / బోయ ఓటర్లు ఉన్నారని, రాయలసీమ జిల్లాలో అత్యధికంగా వాల్మీకి / బోయ ఓటర్లు ఉన్నారని, అయితే పాలకులు వాల్మీకులను ఓట్లు వేసే యంత్రాలుగా వాడుకుంటున్నారని ఆరోపించారు. మంత్రాలయంకు చెందిన వాల్మీకి లక్ష్మన్న రాష్ట్ర ఐక్య వాల్మీకి పోరాట సమితికి 40 సంవత్సరాలుగా రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్నారని తెలిపారు. మంత్రాలయం నియోజకవర్గంలో వాల్మీకి ఓటర్లు అధికంగా ఉన్నందున జనసేన – టీడీపీ కూటమిలో భాగంగా జనసేన ఇన్ చార్జ్ లక్ష్మన్న ఎమ్మెల్యే సీటు కేటాయిస్తే తప్పకుండా విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు మల్లేశ్, మునెప్ప, వీరేష్, లాలప్ప, హనుమంతు , శ్రీను, పరమేశ్, గోపాల్, నాయుడు, ఉరుకుందు , నాగరాజు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ చేయూత నాల్గో విడత 3359 మంది మహిళలకు లబ్ధి



పెద్దకడబూరు, మార్చి 7 (శ్రీచక్ర) :

పెద్దకడబూరు మండలంలోని వివిధ గ్రామాలలో 45 ఏళ్ళ పైబడి 60 ఏళ్ల లోపు మహిళలు 3359 మందికి నాల్గో విడత వైఎస్ఆర్ చేయూత పథకం కింద లబ్ధి చేకూరినట్లు ఎంపీడీఓ జనార్ధన్ గురువారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 3359 మంది మహిళలకు ఒక్కొక్కరికి రూ. 18,750 చొప్పున మొత్తం రూ. 6 కోట్ల 29 లక్ష 81 వేల 250 వారి బ్యాంకు ఖాతాలకు జమ అవుతాయని తెలిపారు. మండలంలో మొత్తం 18 గ్రామ సచివాలయాలు సంబంధించిన వివరాలను వెల్లడించారు. బసలదొడ్డిలో 154 మందికి రూ. 3262500, చిన్నతుంబళం – 1లో 183 మందికి రూ. 3431250, చిన్నతుంబళం – 2లో 122 మందికి రూ. 2287500, దొడ్డిమేకలలో 263 మందికి రూ. 4931250, గవిగట్టులో 121 మందికి రూ. 2268750, హనుమాపురంలో 150 మందికి రూ. 2812500, హెచ్ మురవణి – 1లో 208 మందికి రూ. 3900000, హెచ్ మురవణి – 2లో 178 మందికి రూ. 3337500, జాలవాడిలో 162 మందికి రూ. 3037500, కల్లుకుంటలో 285 మందికి రూ. 5343750, కంబదహాల్ లో 171 మందికి రూ. 3206250, కంబళదిన్నెలో 189 మందికి రూ. 3543750, మేకడోణలో 110 మందికి రూ. 2062500, నౌలేకల్ లో 200 మందికి రూ. 3750000, పెద్దకడబూరు – 1లో 276 మందికి రూ. 5175000, పెద్దకడబూరు – 2లో 222 మందికి రూ. 4162500, పీకలబెట్టలో 124 మందికి రూ. 2325000, తారాపురంలో 221 మందికి రూ. 4143750 చొప్పున మహిళల బ్యాంకు ఖాతాలకు జమ అవుతాయని వెల్లడించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ చేయూత నిధులను మహిళల ఖాతాలకు జమ చేశారని, బ్యాంకుల వారిగా మహిళల ఖాతాలకు జమ అవుతాయని తెలిపారు.

# ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్య ఎక్కడ?

పెద్దకడబూరు, మార్చి 7 (శ్రీచక్ర)



ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్య ఎక్కడ ఉందని ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షులు ఈరేష్ అధికారులను నిలదీశారు. గురువారం ఆయన పెద్దకడబూరులో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా హక్కు చట్టం ద్వారా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలో 25 శాతం ఉచితంగా విద్యను అందిస్తుందని తెలిపారు. కానీ పెద్దకడబూరు మండలంలో ఎంఈఓ, ప్రైవేట్ యాజమాన్యం విద్యా హక్కు చట్టాన్ని నిరుగారుస్తుందని ఆరోపించారు. ఉచిత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులతో ఫీజులు చెల్లించాలని ఫోన్లు చేస్తూ ముక్కు పిండి మరీ వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని మండల విద్యాధికారిణి సువర్ణ సునియం అడిగితే ఇది మా సొంత నిర్ణయం కాదని పై అధికారులు, డీఈఓ విద్యా హక్కు చట్టం ద్వారా చదువుతున్న విద్యార్థులతో ఫీజులు కట్టించుకోవాలని ప్రతి రోజూ చెపుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి తక్షణమే ఎంఈఓ పైన, పాఠశాల యాజమాన్యాలపైన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున డీఈఓ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు అరుణ్, ప్రనీత్, రాము, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఎన్నికల్లో స్వార్థపరులను సాగనంపాలి

- కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్



**కర్నూలు మార్చి 7(శ్రీచక్ర):**

2024 ఎన్నికల్లో స్వార్థ పరులకు చరమగీతం పాడాలని కర్నూలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం 5వ వార్డులోని నిమిషాంబ దేవి ఆలయం వద్ద నుండి టి.జి భరత్ భరోసా యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిత్తారివీధిలో పర్యటించి 6 గ్యారెంటీ కరపత్రాలు ప్రజలకు అందించి మాట్లాడారు. వ్యక్తిగతంగా సంపాదించుకునేందుకు రాజకీయాల్లోకి వచ్చిన ఈ నాయకులను ఇక నుండి నమ్మొద్దని ప్రజలకు చెప్పారు. నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తున్న తనను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కర్నూలు అభివృద్ధి తప్ప తనకు మరొక ఉద్దేశం లేదన్నారు. నగర వాసులు ఎన్నో ఇబ్బందులతో సతమతమవుతున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో అర్హులకు సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందించే బాధ్యత తాను తీసుకుంటానని భరత్ హామీ ఇచ్చారు. యువతకు ఉద్యోగాలు రావాలంటే చంద్రబాబు నాయుడు సీఎం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే యువకులంతా ముందుకొచ్చి తనకు మద్దతు తెలుపుతున్నారన్నారు. తాను గెలిచాక కర్నూలుకు కంపెనీలు తప్పకుండా తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు బాలు, చెన్నారెడ్డి, రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి, లలితమ్మ, నరేష్, సురేష్, మంజుల, వి. లక్ష్మి, సుశీలమ్మ, నాగరాజు, హిదాయత్, హేమలత, షఫీ ఉల్లా, కళ్యాణి, ఎజాస్, ముక్తార్, నాగరాజు, హరిత, సికిందర్, వసుంధర, ఇంద్రజ, నరేష్, జనసేన పార్టీ జన సైనికులు శ్రీనివాస్ రెడ్డి, విజయ్, కిరణ్, రాయలసీమ విద్యార్థి సంఘం నాయకుడు కోనేటి వెంకటేశ్వర్లు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఈ ఐదేళ్ల పాలనలో ఎంత నష్టపోయామో ప్రజలు ఆలోచించాలి

- టిడిపి అభ్యర్థి టి.జి భరత్
- వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్న యువకులు



**కర్నూలు మార్చి 7(శ్రీచక్ర):**

కర్నూలు ప్రజలందరూ ఈ ఐదేళ్లలో ఎంత నష్టపోయారో ఆలోచించాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. గురువారం నగరంలోని ఎన్.ఆర్‌పేటలో వైసీపీకి చెందిన ఉదయ్, చంద్రకాంత్, అన్సర్, రాజ్యలక్ష్మిలు టిడిపి యువనాయకుడు కౌశిక్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ యువకులు తెలుగుదేశం పార్టీవైపు మొగ్గుచూపడం సంతోషించే విషయమన్నారు. తెలుగుదేశం పార్టీ గెలిస్తే యువకుల భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఈ ప్రభుత్వంలో రూ. 5 వేలు ఇచ్చి వాలంటీర్ల ఉద్యోగంతో యువకుల మైండ్ మార్చేశారన్నారు. తమ ప్రభుత్వంరాగానే వాలంటీర్లకు మంచి భవిష్యత్తు, గుర్తింపు ఉండేలా చంద్రబాబు నాయుడు కృషి చేస్తారన్నారు. ఇక కర్నూల్లో ముస్లిం పేరు చెప్పుకొని ఓట్లు అడిగే వారికి ఈ ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. తాను ప్రకటించిన 6 గ్యారెంటీల ద్వారా కర్నూలు రూపురేఖలు మారిపోతాయన్నారు. ప్రజలందరూ తెలుగుదేశం పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. పార్టీలో చేరిన వారిలో ఇమ్రాన్, లక్ష్మన్, జనార్ధన్, అనిల్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి నవీన్, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాశెట్టి శ్రీనివాసులు, జనసేన ఇంచార్జి అర్షద్, టిడిపి నేతలు సోమిశెట్టి హరి, శ్రీకాంత్, అన్వర్, వినోద్, బూత్ ఇంచార్జీలు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వర్షపాతంపై సిఎం రేవంత్ తప్పుడు సమాచారం

**హైదరాబాద్, మార్చి7(శ్రీచక్ర):**

తెలంగాణలో వర్షపాతం నమోదుపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. వర్షపాతంపై ముఖ్యమంత్రివి అబద్దాలని చెప్పారు. భారత వాతావరణ శాఖ లెక్కల ప్రకారం 2023-24 సంవత్సరానికి సాధారణం కంటే 14 శాతం ఎక్కువ వర్షపాతం రాష్ట్రంలో నమోదైందని తెలిపారు. నీటి సమస్యలు తీర్చే సామర్థ్యం లేక.. లోటు వర్షపాతమంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందంటూ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. అబద్దాలు, అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు సత్యదూరమైన మాట్లాడటం పట్ల తెలంగాణ సమాజం అసహ్యించుకుంటున్నదని తెలిపారు. రైతు సమస్యల పరిష్కారంపై రేవంత్ వ్యాఖ్యలు ప్రభుత్వ చేతగాని తనానికి నిదర్శనమని విమర్శించారు.లెక్కల ప్రకారం 2023-24 సంవత్సరానికి సాధారణానికంటే 14శాతం ఎక్కువ వర్షపాతం తెలంగాణలో నమోదు అయ్యింది. నీటి సమస్యలని తీర్చే చేవలేక, చేతకాక .. లోటు వర్షపాతం అని మాట్లాడడం విడ్డూరం అన్నారు.

# రాష్ట్రంలోనే కర్నూలు కలెక్టర్ కార్యాలయ భవనాన్ని ఉత్తమంగా ఉండేలా తీర్చిదిద్దుతాం






- రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, శాసనసభ వ్యవహారాలు, వాణిజ్యపన్నుల నైపుణ్య అభివృద్ధి & శిక్షణ శాఖ మంత్రి జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్

**కర్నూలు, మార్చి 7(శ్రీచక్ర):**

రాష్ట్రంలోనే కర్నూలు కలెక్టర్ కార్యాలయ భవనాన్ని ఉత్తమంగా ఉండేలా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, శాసనసభ వ్యవహారాలు, వాణిజ్యపన్నుల నైపుణ్య అభివృద్ధి & శిక్షణ శాఖ మంత్రి జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. కలెక్టరేట్ భవన మరమ్మత్తుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 8 కోట్ల రూపాయల వ్యయంతో పునరుద్ధరించిన కర్నూలు కలెక్టరేట్ భవనాన్ని గురువారం రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, శాసనసభ వ్యవహారాలు, వాణిజ్యపన్నుల నైపుణ్య అభివృద్ధి & శిక్షణ శాఖ మంత్రి/జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖా మంత్రి మాట్లాడుతూ దాదాపు 30 సంవత్సరాల కిందట నిర్మించిన కలెక్టరేట్ కాంప్లెక్స్ ను ఆధునీకరించి ఈరోజు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, పరిపాలన మీద రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనని పేర్కొన్నారు. అదే విధంగా సునయన ఆడిటోరియంను కంట్రీ క్లాస్ ఆడిటోరియం గా తయారు చేయడం జరుగుతుందన్నారు. రిపేర్స్, ఆధునికరణకు 8 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, త్వరలో మరో 12 కోట్ల రూపాయలతో కలెక్టరేట్ చుట్టూ ఉండే ఎ క్యాంప్ ప్రాంతాన్ని మోడ్రన్ ఏరియాగా తీర్చిదిద్దుతామన్నారు. ఏ-క్యాంప్ నుండి కలెక్టరేట్ ద్వారా వెళ్ళే రోడ్డు మార్గం ఏదైతే కనెక్టివిటీ అవసరమో అవన్నీ కూడా ప్రాపర్ మాస్టర్ ప్లానింగ్ డిజైన్ ప్రకారం చేయనున్నామని, డిజైన్ కూడా రాష్ట్రంలోనే బెస్ట్ ఆర్కిటెక్ట్స్ తో చేయించడం జరిగిందన్నారు. గ్రీనరీ, బ్యూటిఫికేషన్, పబ్లిక్ స్పేసెస్ తదితర అన్ని పనులను కూడా రెండు మూడు నెలల్లో పూర్తి అయ్యే లోపు కర్నూల్ కలెక్టరేట్ కాంప్లెక్స్ బ్రాండ్ న్యూ బిల్డింగ్ కాంప్లెక్స్ గానే కాకుండా కాంప్లెక్స్ చుట్టూ ఉన్న స్థలంతో రాష్ట్రంలోనే ఉత్తమంగా ఉండబోతున్నాయని ఆర్థిక శాఖ మంత్రి పేర్కొన్నారు. .ఎక్కడ అభివృద్ధి జరిగిందనే ప్రశ్నలు వేసిన వారందరికీ ఇదొక నిదర్శనంగా నిలవబోతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 30 సంవత్సరాల తర్వాత కర్నూల్ కలెక్టరేట్ కు మరొక కొత్త రూపం తీసుకొని రావడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ అనే వ్యవస్థ పరిపాలన మొత్తం జరిగేది ఇక్కడ నుండే అందుకే బ్రిటిష్ కాలం నుండి కలెక్టర్, తహసిల్దార్ కార్యాలయాలకు చాలా ప్రాముఖ్యత ఉండేదన్నారు. పరిపాలన యొక్క ప్రధాన కార్యాలయం అనేది ఎంత సిస్టమాటిక్ గా ఉంటుందో పరిపాలన కూడా ఆ విధంగా ఉంటుందనేది మనకు ఒక నిదర్శనమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామాల నుండి వచ్చిన ప్రతిభగల విద్యార్థులకు ఉచితంగా సివిల్ సర్వీస్ పరీక్షలకు సంబంధించిన కోర్సులు ఇవ్వడంతో పాటు హాస్టల్ వసతిని కల్పించిన ఏకైక కళాశాల సిల్వర్ జూబ్లీ కళాశాలని, ఆ కళాశాలను పీవీ నరసింహారావు గారు స్థాపించారన్నారు. ఇప్పుడు ఆ కళాశాల శిధిలావస్థకు చేరిందని, మన ప్రభుత్వంలో జగన్నాథ గట్టు వద్ద సిల్వర్ జూబ్లీ కళాశాలను ఏర్పాటు చేస్తున్నామని, స్థాపించినప్పటినుండే దాదాపుగా 750 మంది విద్యార్థులు ఉన్నారన్నారు..రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన మీద ఎంతో చిత్తశుద్ధితో ఉందని కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితిలో కూడా ఎంతో చక్కగా పరిపాలన చేయడం జరిగిందన్నారు. రెండు సంవత్సరాలు కరోనా తో ఇబ్బంది పడాల్సి వచ్చిందని, ఇప్పుడు రెండు సంవత్సరాలు పూర్తయ్యేసరికి ప్రతిదీ ప్రారంభించుకుంటున్నామని తెలిపారు. గత కొంతకాలంగా వారానికి ఒక ఇరిగేషన్ ప్రాజెక్ట్, ఇన్ఫ్రా స్ట్రక్చర్ ప్రాజెక్ట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్నారని ఆర్థిక శాఖ మంత్రి పేర్కొన్నారు. తొలుత పునరుద్ధరించక ముందు ఉన్న కలెక్టరేట్ భవనాన్ని, 8 కోట్ల రూపాయల వ్యయంతో పునరుద్ధరించిన కలెక్టరేట్ భవనాన్ని ఫోటోల ద్వారా ఆర్థిక శాఖ మంత్రికి కలెక్టర్ వివరించారు. సికార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, ఎమ్మెల్సీ మధుసూదన్, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, కర్నూలు శాసనసభ్యులు హఫీజ్ ఖాన్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూల్ నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ,జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన రావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సహజ, మానవ నిర్మిత విపత్తులతో పాటు రసాయన విపత్తుల(కెమికల్ డిజాస్టర్స్) నివారణ పై ప్రభుత్వం దృష్టి



- టిజివి రాయలసీమ ఆల్కలీస్ & అలైడ్ కెమికల్స్ లిమిటెడ్ ఫ్యాక్టరీ లో మాక్ ఎక్సర్‌సైజ్
  స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగ ప్రసన్న లక్ష్మి,

**కర్నూలు, మార్చి 7(శ్రీచక్ర):**

సహజ, మానవ నిర్మిత విపత్తుల తోపాటు కెమికల్ డిజాస్టర్స్ నివారణపై విపత్తుల సంస్థ దృష్టి సారించిందని , ఇందు కోసం ముందస్తు అవగాహన కార్యక్రమాలు,జాగ్రత్త చర్యలతో పాటు ప్రణాళికలు రూపొందించడం వలన రసాయనిక ప్రమాదాల స్థాయిని తగ్గించుకోవచ్చని కర్నూలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగ ప్రసన్న లక్ష్మి,,డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఐ.నారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ మరియు జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం కర్నూలు మండలం గొందిపర్ల గ్రామంలోని టిజివి రాయలసీమ ఆల్కలీస్ & అలైడ్ కెమికల్స్ లిమిటెడ్ ఫ్యాక్టరీ లో కెమికల్ ఎమర్జన్సీ మాక్ ఎక్సర్‌సైజ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, ఆరోగ్య,రవాణా శాఖ, ఎస్డీఆర్ఎఫ్, ఏపీఎస్పిఆర్ఎఫ్, కాలుష్య నియంత్రణ మండలి విభాగాలతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ మాక్ ఎక్సర్‌సైజ్లో భాగంగా టి జి వి రాయలసీమ ఆల్కలీస్ & అలైడ్ కెమికల్స్ లిమిటెడ్ ఫ్యాక్టరీ లో రసాయనిక ప్రమాదం జరిగితే ఎలా ప్రతిస్పందించి చర్యలు తీసుకుంటారో ప్రత్యక్షంగా చూపించారు. ఫైర్ సిబ్బంది వచ్చి ఫ్యాక్టరీలోని ప్రమాదంలో ఉన్న ఫ్యాక్టరీ సిబ్బందిని ఎన్డిఆర్ఎఫ్,ఎస్డిఆర్ఎఫ్ బృందాలు రక్షించడం,స్థానిక ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం, మెడికల్ క్యాంపులు నిర్వహించడం,ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో క్షతగాత్రులకు వైద్య సేవలు అందించడం వంటి ప్రక్రియలను ప్రత్యక్షంగా చూపించారు. మొదట జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి అవినాష్ జయసింహ ఆధ్వర్యంలో ప్లాంట్ లో చిక్కుకున్న వారిని అధునాతన పరికరాలతో బయటికి తీసుకొని వచ్చారు. తెచ్చేందుకు తీసుకునే చర్యలను ప్రయోగాత్మకంగా చూపించారు..ప్లాంట్ లో ప్రమాదం జరిగినపుడు పక్కనే ఉన్న పంచలింగాల గ్రామ ప్రజలను రెవెన్యూ, రవాణా శాఖల ఆధ్వర్యంలో సమీపంలోని మాంటి సోరి స్కూల్ కు తరలించారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను అంబులెన్స్ లో ఆస్పత్రులకు తరలింపు, వైద్య శిబిరాల్లో వైద్య సేవలు అందించడం, ట్రాఫిక్ నియంత్రణ వంటి సేవలు నిజమైన ప్రమాదం జరిగితే ఎలా చర్యలు తీసుకుంటారో అలా చేసి చూపించారు..ఈ మాక్ ఎక్సర్‌సైజ్ కార్యక్రమం ఉదయం 09 గం.ల నుండి మ.12:30గం.ల వరకు జరిగింది. ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగ ప్రసన్న లక్ష్మి,డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ మాక్ ఎక్సర్‌సైజ్ వల్ల కెమికల్ డిజాస్టర్స్ జగిగినప్పుడు ఏ విధంగా కర్మాగారాల యజమాన్యం,జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా సత్వరం తీసుకోవాల్సిన చర్యల లోటుపాట్ల గురించి అధికారులకు అవగాహన కలుగుతుందని తెలిపారు. ఎక్కువ శాతం ప్రమాద తీవ్రత కలిగిన కర్మాగారాలలో మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహణ లో భాగంగా టిజివి రాయలసీమ ఆల్కలీస్ %ు% అలైడ్ కెమికల్స్ లిమిటెడ్ ఫ్యాక్టరీ లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని శాఖల సమన్వయంతో ఈ ఎక్సర్‌సైజ్ ను విజయవంతంగా పూర్తి చేశామని వారు వివరించారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ డిపిఎం అనుపమ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారి ఆదేశానుసారం జిల్లాస్థాయి ఆఫ్ సెట్ మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించడం జరిగిందని, ఇలా చేయడం వలన ఫ్యాక్టరీలోని సిబ్బందికి, ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల ప్రజలకు, ఏదైనా ఆపదలో జరిగితే వారిని కాపాడుట కొరకు ప్రభుత్వం తరపున ఇన్ని శాఖల వారు వచ్చి కాపాడుతారని నమ్మకం కూడా కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ,అగ్ని మాపక శాఖ అధికారి అవినాష్ జయసింహ,డిజాస్టర్ మేనేజ్మెంట్ డిపిఎం అనుపమ, కాలుష్య నియంత్రణ అధికారి మునిప్రసాద్, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీధర్,పబ్లిక్ హెల్త్ ఈఈ చంద్రమోహన్, విద్యుత్ శాఖ ఈఈ రమేష్, డిఎంహెచ్వో రామ గిడ్డయ్య, కర్నూలు తహశీల్దార్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# సూపర్ సిక్స్ పథకాలుతో డోర్ టు డోర్ పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి





**కర్నూలు, మార్చి 7(శ్రీచక్ర):**

బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ-బాబు సూపర్ 6 డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా కల్లూరు అర్బన్ 19వ వార్డు జోహరాంపురం రోడ్డు స్నేహ చికెన్ సెంటర్ లైన్‌లలో ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకుంటూ, పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే, పాణ్యం టీడీపీ అభ్యర్థి గౌరు చరితారెడ్డి. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇంఛార్జి గౌరు వెంకట రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కల్లూరు అర్బన్ కన్వీనర్ తెలుగు పురుషోత్తం రెడ్డి వార్డ్ ఇంచార్జి మరియు తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్,నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి, ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఎస్ ఫిరోజ్,అర్బన్ నాయకులు పల్లె రఘునాథ్ రెడ్డి,వంగల జనార్దన్ రెడ్డి, నరేంద్రనాథరెడ్డి, సీమ ప్రసాద్ రెడ్డి, విజయ్‌యాదవ్, జగదీష్, మహిళ నాయకురాలు అనసూయ బాయి, జనసేన నాయకులు శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## భాష పండితుల పదోన్నతులు కల్పించండి

● అంకాల్ కొండయ్య



**ప్రొద్దుటూరు, మార్చి 7, (శ్రీచక్ర) :**

భాషా పండితుల పదోన్నతులు చేపట్టి పాఠశాల విద్యా రంగాన్ని పటిష్టం చేయాలని భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు అంకాల్ కొండయ్య పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. గురువారం అమరావతిలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధుల సమావేశంలోఅంకాల్ కొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 సంవత్సరం నుండి 1000 మందికి పైగా భాషా పండితులు డిఈవో పూల్ ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. 91 జీవో ప్రకారం భాషోపాధ్యాయులు అందరూ పదోన్నతి పొందాల్సి ఉండగా తదనంతరం అర్హతల్లో చేసిన మార్పు వల్ల కొందరు భాషా పండితులు పదోన్నతి కోల్పోయారని వారికి తక్షణమే పాఠశాల సహాయకులుగా పదోన్నతులు కల్పించాలని కోరారు. భాషా పండిత వ్యవస్థ రద్దయినప్పటికీ సంవత్సరాల తరబడి ఇతర పోస్టులలో వేతనం తీసుకోవాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమన్నారు. కావున డిఈ ఓ పూల్ భాషా పండితులకు పదోన్నతి కల్పించాలన్నారు. ఏళ్ల తరబడి పదోన్నతులకు నోచుకోక భాషా పండితులు పనిచేయడం విద్యా వ్యవస్థకు మంచిది కాదన్నారు. కమిషనర్ సురేష్ కుమార్ భాషా పండితుల సమస్యపై దృష్టి సారించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు కొండయ్య తెలిపారు.

## ప్రొద్దుటూరు అక్క చెల్లెమ్మలను ఆదుకోవడమే తన లక్ష్యం

● ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మార్చి 7, (శ్రీచక్ర) :**

ప్రొద్దుటూరు అక్కచెల్లెమ్మలను ఆదుకోవాలని తన లక్ష్యమని ఎమ్మెల్యే రాచములలో శివ ప్రసాద్ రెడ్డి తెలిపారు. 24వ వార్డులో ఆయన, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి తో కలిసి గురువారం 21వ రోజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 24వ వార్డ్ కౌన్సిలర్ షేక్ కమల్ భాష ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచారంలో ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన సంక్షేమం, ప్రతి ఇంటికి అందిన లబ్ధి, నియోజకవర్గంలో తన ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి, తమ స్థానిక నాయకత్వం ప్రజలకు అందుబాటులో ఉన్న తీరును వివరించి, సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే తిరిగి ప్రజలందరు ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, వైసీపీ మహిళా పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద, జడ్పీటీసీ జేష్టాది శారద, నాయకులు పాతకోట బల రామిరెడ్డి, 24 వ ముఖ్య నాయకులు జామాలు, ఇస్మాయిల్ ,ఓబుల్ రెడ్డి, సోహెల్ మార్కాపురం సుజిత్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్లో వైసిపి పార్టీ గెలిచే అవకాశం లేదు

● మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



**ప్రొద్దుటూరు, మార్చి 7 (శ్రీచక్ర) :**

ఆంధ్ర ప్రదేశ్ లో వైసిపి పార్టీ గెలిచే అవకాశం లేదని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి స్పష్టం చేశారు. గురువారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ దోచుకోవడం, అప్పులు చేయడమే వైసీపీ పాలన 5 సంవత్సరాలలో సాగిందని తెలిపారు. తాను గెలవనని సీఎం జగన్ కు అర్థమైనా తిరిగి మరోసారి గెలిస్తే వైజాగ్ లో ప్రమాణస్వీకారం చేస్తానని, అక్కడే నివాసం ఏర్పాటు చేసుకుంటానని ప్రజలను మభ్యపెట్టడం సరికాదన్నారు. వైసీపీ నాయకులంతా టిడిపి, జనసేనలో చేరుతున్నారని, నెల్లూరు లో వైసీపీ ఖాళీ అయిందని వివరించారు. రాష్ట్రం అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మారిందని, పరిపాలన చేసే సచివాలయాన్ని సైతం కుదవపెట్టేసారని వీటిని ప్రజలంతా ఆలోచించాలని తెలిపారు. రాష్ట్రంలో 140సీట్లకు పైగా గెలిచి తెలుగుదేశం అధికారంలోకి రాబోతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు మంత్రులు సైతం జగన్ ను వీడి తెలుగుదేశంపార్టీలో చేరుతున్నారని, ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వాలంటీర్లకు, కొన్ని సంఘాలకు బహుమతులను ఇచ్చి మభ్యపెట్టే చర్యలు చేయడం సరికాదన్నారు. ఇచ్చిన గృహాలకే మళ్ళీ పట్టాలను పంపిణీచేయడం ఎన్నికల వేల కపట నాటకాలే అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఎక్కడ వైసిపి గెలనదని, ప్రశాంత్ కిషోర్ సైతం చెప్తున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అమీర్ బాష, మాజీ టిడిపి పట్టణాధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు





**పెద్దకడబూరు, మార్చి 7 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని హులికన్వి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో గురువారం గ్రామ సర్పంచ్ చిన్న మహదేవ ఆధ్వర్యంలో 2 బోర్లు వేయించారు. జలజీవన్ మిషన్ కింద గ్రామంలో ప్రతి ఇంటికి తాగునీరు అందించాలనే ప్రధాన ఉద్దేశంతో రెండు బోర్లను వేయించామన్నారు. వేసవికాలం మొదలౌతున్న కారణంగా గ్రామ ప్రజలకు తాగునీటి విషయంలో ఎలాంటి అసౌకర్యం ఉండరాదనే సదుద్దేశంతో బోర్లు వేయించామని తెలిపారు. గ్రామానికి రెండు బోర్లు వేయినందుకు గ్రామ ప్రజలు, కార్యకర్తలు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పెద్ద మహదేవ, తలారి తిక్కన్న, నరసప్ప, పెద్ద ఈరన్న, తిక్కన్న, పెద్ద యల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి





**కల్లూరు, మార్చి 7 (శ్రీచక్ర):**

పాణ్యం నియోజకవర్గ పరిధిలోని,కల్లూరు మండలం సల్కాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన డా.వైఎస్సార్. రైతు భరోసా కేంద్రం వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ భవనం, డా.వై.యస్.ఆర్.విలేజ్ హెల్త్ క్లినిక్, సచివాలయం నూతన భవనాల ప్రారంభోత్సవం, సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరై,ప్రారంభించిన పాణ్యం ఎమ్మెల్యే మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి. అనంతరం కల్లూరు చెన్నమ్మ సర్కిల్ నుండి సుంకులమ్మ గుడి వరకు నూతనంగా నిర్మించిన డివైడర్, సెంట్రల్ లైటింగ్ ను పూజ కార్యక్రమం ద్వారా ప్రారంభించిన ఎమ్మెల్యే. ఈకార్యక్రమాలలో పలువురు సల్కాపురం గ్రామంలోని మరియు కల్లూరు మండలంలోని,కల్లూరు అర్బన్ లోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు,సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జెడి. లక్ష్మీనారాయణను మర్యాదపూర్వకంగా కలిసిన అడ్వకేట్ అంబవరం ప్రతాప్ రెడ్డి



**కడప, మార్చి 7(శ్రీచక్ర):**

హైకోర్టు అడ్వకేట్, సైకాలాజిస్ట్ అయినటువంటి డా. అంబవరం ప్రతాప్ రెడ్డి గురువారం విజయవాడలోని జై భారత్ నేషనల్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జేడి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాజకీయాలు అంటే ఎటువంటి స్వార్థం లేకుండా ప్రజలకు సేవా చేయడం అన్నారు. ప్రతాప్ రెడ్డి లాంటి యువకులు రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ప్రతాప్ రెడ్డి 14 డిగ్రీలు అందుకొని అరుదైన ఘనత సాధించారని అభినందించారు. అనంతరం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ అంశాల గురించి చర్చించడం జరిగిందన్నారు. తమ సహకారం కూడా పార్టీకి ఉంటుందని అన్నారు.

# ప్రొద్దుటూరులో మరో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మార్చి 7, (శ్రీచక్ర) :**

ప్రొద్దుటూరు లో మరో వాటర్ ట్యాంక్ బుమి పూజ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నిర్వహించారు. గురువారం ఆయన ప్రొద్దుటూరు దాదాపు 195 కోట్ల రూపాయల వ్యయంతో పట్టణంలోని ప్రధాన కాలువల ఆధునీకరణతో పాటు, దాదాపు 220 కోట్ల రూపాయల వ్యయంతో పైప్ లైన్ ఆధునీకరణకు, రామేశ్వరంలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు 150 కోట్ల రూపాయలతో అమృత్ పథకం కింద శ్రీశైలం నుండి త్రాగునీరు తెప్పించడం, పైప్ లైన్ ఆధునీకరణ చేసి నీటి సమస్యను తొలగించామని వివరించారు. మరో ప్రధాన సమస్య పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, దోమల నివారణ అని ఇందుకోసం కాల్వల వెడల్పు లోతును పెంచి, చిన్న కాల్వల నుండి నీరు పెద్ద కాల్వల లోకి వెళ్లేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రొద్దుటూరు అభివృద్ధి కోసం తన చివరి శ్వాస వున్నంత వరకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వైస్ ఛైర్మన్ సి.ఎస్.ఖాజామోహిద్దీన్, కౌన్సిలర్ పాతకోట మునివంశీధర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# భారీగా పాండిచ్చేరి మద్యం పట్టివేత




**పొద్దుటూరు,మార్చి 7 (శ్రీచక్ర) :**

స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో పోలీస్ స్టేషన్ ప్రొద్దుటూరు పరిధిలో ఈ ఈరోజు ప్రొద్దుటూరులో ఇతర రాష్ట్రాలకు సంబంధించిన మద్యం అమ్మకాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో మధ్యాహ్నం ప్రొద్దుటూరు కు చెందిన శ్రీనివాసరెడ్డి మరియు చంద్రమోహన్ అనే వ్యక్తులను వాసవి సర్కిల్ వద్ద అదుపు లోకి తీసుకొని వీరి నుంచి మొత్తం 74 ఫుల్ బాటిల్స్ వివిధ రకాల కాస్ట్లీ పాండిచ్చేరి మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ చేశారు. పట్టుబడిన మొత్తం మద్యం విలువ ఆంధ్రప్రదేశ్ లో 60000 రూపాయల వరకు ఉంటుంది. వీరు రైలులో పాండిచ్చేరి మద్యం తెచ్చి అధిక ధరలకు ప్రొద్దుటూరు, జమ్మలమడుగు తదితర ప్రాంతాలలో అమ్మేవారని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్స్పెక్టర్ వెల్లడించారు. ఎస్ఈబి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా ఇతర రాష్ట్రాలకు సంబంధించిన మద్యాన్ని కలిగి ఉన్న, అమ్మిన, రవాణా చేసిన, కొనుగోలు చేసిన, అదేవిధంగా అక్రమంగా ఇసుక ట్రిప్పర్లు, ట్రాక్టర్ల ,ద్వారా రవాణా చేసినా, జూదం, మట్కా, గంజాయి అమ్మకాలు చేసినా వారిపై కఠినమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ఈబి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్ కుమార్ తెలియజేసారు. నేర సమాచారం తెలిస్తే ఎవరైన, ఎస్ఈబి స్టేషన్‌కు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.దాడులలో ఎస్సై కిషోర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళ కు చిరుకానుకలు

## ప్రముఖ న్యాయవాది సి.వి విజయలక్ష్మి



**ప్రొద్దుటూరు, మార్చి7 (శ్రీచక్ర) :**

మహిళా దినోత్సవం సందర్భంగా అవోపా మహిళలకు పలు రకాల కానుకలు అందించామని అడ్వకేట్, బిజేఎంఎం రాష్ట్ర ట్రెజరర్, జిల్లా లీగల్ అడ్వైజర్, డివిజనల్ రైల్వే బోర్డు మెంబరు సి. వి. జయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం స్థానిక ఆమె నివాసంలో ఆమె అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బిజేపి తరపున ఆయుష్మాన్ భారత్ కార్డులు, పోస్టాఫీసు వారు సోలార్ రూఫ్ టాప్ స్కీం క్రింద నమోదు చేశారని వివరించారు. ఒక కిలో వాట్ కి 30,000, 2 కిలో వాట్లకు 60,000, 3 కిలో వాట్లకు 78,000 సబ్సిడీ, 3000 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవోపా మహిళలు పాల్గొన్నారు.

# ఎవరూ ఊహించని నిర్ణయం తీసుకున్న రాజకీయ వ్యూహకర్త (కోడిగుంపల నాయబ్ రసూల్)

## సైకిల్‌పై సవారికి రంగం సిద్ధం

**పామూరు, మార్చి 7(శ్రీచక్ర) :**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జండా కూడా పుట్టకముందే పార్టీకి, జగన్మోహన్ రెడ్డికి ప్రకాశం జిల్లాలో ఎంతోమంది రాజకీయ నాయకులు అండగా నిలిచారు. జగన్మోహన్ రెడ్డికి ఆప్తులుగా కొంతమంది నిలిచారు.అలాంటి ప్రముఖులలో కోడిగుంపల నాయబ్ రసూల్ ఒకరు. పార్టీ పుట్టినప్పటినుంచి తనదైన శైలిలో పార్టీకి సహాయ సహకారాలు అందిస్తూ, పామూరు మండలంలో గట్టి పునాదులు వేయడంలో ఆయన పాత్ర క్రియాశీలమైనది. 2014లో వైసిపి ఓడిపోవడం మరల 2019లో పార్టీ అధికారంలోకి రావడం లోనూ పామూరు మండలమే కాకుండా ప్రకాశం జిల్లా వ్యాప్తంగా పలువురి నాయకుల సహాయ సహకారాలతో తనకు పరిచయం ఉన్న ప్రతి నియోజకవర్గంలో రాజకీయ విశ్లేషణలు కొనసాగిస్తూ జగన్మోహన్ రెడ్డి పై ప్రజలకు నమ్మకం కలిగించడంలో తన వంతు పాత్ర పోషించారు. 2019లో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇతర పార్టీ నాయకులు వైసీపీలో చేరడం, పార్టీకి పనిచేసిన వారిని విస్మరించడం లాంటి రకరకాల కారణాలతో అప్పటినుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా రాజకీయంగా స్తబ్దుగా ఉండిపోయారు. పార్టీకి పనిచేసింది కొందరు అధికారం అనుభవిస్తున్నది కొందరు అనేది జగమెరిగిన సత్యం.

**రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా సైకిల్ ఎక్కబోతున్నాను..**

**కోడిగుంపల నాయబ్ రసూల్**

ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా, బిడ్డల భవిష్యత్తు దృష్ట్యా, రాష్ట్రంలో స్తంభించిపోయిన అభివృద్ధిని తిరిగి గాడిలో పెట్టేందుకు సమర్థవంతమైన నాయకత్వం, అనుభవంతో కూడిన నాయకత్వం రాష్ట్ర ప్రజలకు అవసరమని, అందుకే తన వంతు బాధ్యతగా తెలుగుదేశం పార్టీలో చేరబోతున్నానని ఆయన అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఇబ్బడి ముబ్బడిగా పెరిగిన నిత్యావసరాల ధరలు, భవన నిర్మాణానికి అవసరమైన ఇసుక ,సిమెంటు, ఇనుము ధరలు పేద మధ్యతరగతి ప్రజలను కష్టాల పాలు చేశారని ఆయన అన్నారు. మద్యపానం ధరలు అమాంతంగా పెంచి కూలీల దినసరి సంపాదన కూడా ప్రభుత్వమే దోచుకుంటుందని ఆయన అన్నారు. దినసరి కూలి రోజుకు 500 సంపాదిస్తే 250 రూపాయలు మద్యానికే ఖర్చుపెట్టి ఖాళీ చేతులతో ఇంటికి వెళ్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 70 రూపాయలు ఉన్న మద్యం సీసా జగనన్న 200 నుంచి 250 రూపాయలకు ధరలు పెంచి వారి దినసరి కష్టాన్ని కూడా వారి కుటుంబానికి చెందకుండా చేశాడని అన్నారు. విద్యుత్ చార్జీలు , ఆర్టీసీ బస్సు చార్జీలు ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతిదీ సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు అందకుండా చేశాడని అన్నారు. జాబ్ క్యాలెండర్ మరిచాడు, మద్యపానం నిషేధం మరిచాడు, రాజధానిని మరిచాడు, సి పీ ఎస్ రద్దుమరిచాడు, ప్రభుత్వ ఆస్తులు తనకా పెట్టి 2000 3000 పేద ప్రజలపై విసిరు తూ పేద



ప్రజలపై ఎంతో ప్రేమ ఉన్నట్టు నటిస్తున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. లక్షల కోట్లు అప్పులు చేసి ప్రజలపై భారం వేశాడని అన్నారు.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని రాబోవు రోజుల్లో వైసీపీ ప్రభుత్వం కనుమరుగవుతుందని ఆయన జోష్యం చెప్పారు. ముఖ్యంగా కనిగిరి నియోజకవర్గం లో సమర్థవంతమైన పాలకుడుగా డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి పేరు తెచ్చుకున్నారని, గత తన పదవీకాలంలో కనిగిరి నియోజకవర్గం లో శాశ్వతమైన పనులు చేసి ప్రజల గుండెల్లో నిలిచాడని ఆయన అన్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయిన ఎక్కడ విశ్రాంతి తీసుకోకుండా నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో విస్తృతంగా పర్యటనలు చేస్తూ ఏ గడపలో కష్టం ఉన్న ఆ గడపకు వెళ్లి ఆ కుటుంబాలకు అండగా నిలిచాడని అన్నారు. ముఖ్యంగా కనిగిరి నియోజకవర్గంలో పేద మధ్యతరగతి కుటుంబాలకు సుమారు 50 వేల మందికి పైగా కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయించి కొత్త చరిత్ర సృష్టించాడని అన్నారు. అలాగే పేద మధ్యతరగతి కుటుంబాలకు ఐదు రూపాయలకే భోజనం అన్న క్యాంటీన్ ద్వారా అందిస్తూ సేవా కార్యక్రమాలలో తనకు తానే సాటి అని నిరూపించుకున్నాడని తెలిపాడు. ప్రస్తుత రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ఇలాంటి సేవా దృక్పథం కలిగిన డైనమిక్ లీడర్లు అవసరం ఉందని అన్నారు. ఇలాంటి పలు కారణాలతో టిడిపిలో చేరుతున్నట్లు ఆయన అన్నారు.

# అంబేద్కర్ వాదుల నియోజవర్గ స్థాయి సదస్సును జయప్రదం చేయాలి

**దర్శి, మార్చి 7(శ్రీచక్ర) :**

స్థానిక మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆఫీసు దర్శిలో రాష్ట్ర దళితసేన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో , ఈనెల 25వ తేదీన అంబేద్కర్ సామాజిక భవనం కి స్థలం కేటాయించి, భవనం నిర్మాణానికై దర్శి నియోజకవర్గంలో అంబేద్కర్ వాదుల సదస్సు ను దర్శి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దానికి సంబంధించిన ప్రచార వాల్ పోస్టర్లను స్థానిక మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ పరిశిపోగు రవికుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రదళిత సేన దర్శినియోజకవర్గ అధ్యక్షులు గర్నెపూడి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఐదు మండలాల పరిధిలో నియోజకవర్గ కేంద్రమైన భారతరత్న రాజ్యాంగనిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక భవనం లేక అనేక సందర్భాల్లో జిల్లా ఉన్నతాధికారుల నుండి మండల నియోజకవర్గ ప్రజా ప్రతినిధులకు అధికారులకు విన్నవించిన పట్టించుకోవటం లేదని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు దర్శి నగర పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ భూ బకాసురులు చేతుల్లో పర్మిషన్ లేకుండా ప్రైవేట్ గా వెంచర్లు వేస్తున్న అటువైపు అధికారులు కన్నెత్తి చూడకపోవటం బాధాకరం ,అధికారుల నిర్లక్ష్యం నిదర్శమని ఆయన అన్నారు. ఈనెల 25వ తారీకున దర్శి నియోజకవర్గ అంబేద్కర్ వాదుల సదస్సు నిర్వహిస్తున్నట్లు , ఈ సదస్సుకి అంబేద్కర్ వాదులు, ప్రజా సంఘాల నాయకులు దళిత సంఘాల నాయకులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యుదయవాదులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశం లో,రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి.మోషే, మాదిగ మహానాడు జిల్లా అధ్యక్షులు గట్టుపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీల సంక్షేమం తెలుగుదేశంతోనే సాధ్యం

**చీరాల, మార్చి 7(శ్రీచక్ర) :**

బీసీ డిక్లరేషన్ పై హర్షం వ్యక్తం చేస్తూ చీరాల పట్టణ గడియారం స్తంభం సెంటర్ నందు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎం ఎం కొండయ్య జయహో బీసీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా పూలే విగ్రహానికి పూలమాల వేసి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.జయహో బీసీ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం జనసేన పార్టీలు ప్రవేశపెట్టిన బీసీ డిక్లరేషన్ పై హర్షం వ్యక్తం చేస్తూ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి ధన్యవాదములు తెలియచేశారు. అనంతరం కొండయ్య మాట్లాడుతూ...తెలుగుదేశం అంటే బీసీల పార్టీ అని,బీసీల సంక్షేమం కోసం పాటు పడే పార్టీ అని,బీసీ డిక్లరేషన్ లో ముఖ్య అంశాలైన బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు చేస్తాం అన్నారు.పెన్షన్ ను నెలకు 4000 పెంచుతాం.అని అన్నారు. ప్రత్యేక రక్షణ చట్టం తీసుకువస్తాం అన్నారు.సామాజిక న్యాయ పరిశీలన కమిటీ ఏర్పాటు చేసి హక్కుల్ని కాపాడుతాం అన్నారు. బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తాంఅని తెలిపారు.స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను వైసీపీ ప్రభుత్వం 34% నుండి 24% తగ్గించింది 16, 800 పదవులు దూరం చేశారు అన్నారు.అధికారంలోకి వచ్చాక 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తాం అని తెలిపారు. చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తాం అని తెలియజేసారు.ఆర్థిక అభివృద్ధి ఉపాధికి ప్రోత్సాహాలు పునరుద్ధరిస్తాం అన్నారు. స్వయం ఉపాధి కి ఐదేళ్లలో పదివేల కోట్లు ఖర్చు చేస్తాం మన్నారు.చంద్రన్న బీమా 10 లక్షలతో పునరుద్ధరిస్తాం అన్నారు. పెళ్ళికానుకలు లక్ష రూపాయలకు పెంచుతామన్నారు.శాశ్విత కుల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తాం అన్నారు.విద్యా పథకాలు అన్ని పునరుద్ధరిస్తాం అన్నారు. బీసీ భవనాలు కమ్యూనిటీ హాళ్లు నిర్మాణాలను ఏడాదిలో పూర్తి చేస్తాం అన్నారు. బీసీల అభ్యున్నతికి, సంక్షేమానికి ఎంతగానో లబ్ది చేకూరుస్తాయని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేనల ఉమ్మడి ప్రభుత్వ గెలుపు కోసం బీసీ సోదరులు ముందుంటారన్నారు. ఈ కార్యక్రమంలో కౌతరపు జనార్ధన్,గజవల్లి శ్రీనివాసరావు, నాసిక వీరభద్రయ్య, హరి ప్రసాద్, రత్నబాబు, మంచాల రామిరెడ్డి, సయ్యద్ బాబు, లావేటి శ్రీనివాస్ తేజ, రమేష్, తేలప్రోలు నాగేశ్వరరావు,నరాల తిరుపతి రాయుడు, మోహన్ గౌడ్, పులిపాటి శేఖర్, పృద్వి రామారావు,చీమకుర్తి ప్రకాష్ జనసేన పార్టీ నాయకులు ఆర్కే నాయుడు, కారంపూడి పద్మిని, ఎస్ కే భాష, సాయి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# సమాజాభివృద్ధిలో కీలక పాత్ర మహిళలదే





**కనిగిరి, మార్చి 7(శ్రీచక్ర) :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవమును పురస్కరించుకొని గురువారం కనిగిరి మండల కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల నందు మండల న్యాయ సేవాధికార సంస్థ,కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్, సార్డ్స్ సంస్థ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో కీలక పాత్ర మహిళదేనని అన్నారు.ఇంటి పనులే కాకుండా సమాజంతో పాటు వివిధ రంగాల్లోనూ తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు విద్య, సేవ, సైన్స్, టెక్నాలజీ ఇలా అనేక రంగాలలో మహిళలు చేసిన కృషి చాలా ప్రత్యేకమైందని అన్నారు.దీనికి గుర్తింపుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం జరుపుకుంటారని అన్నారు.స్త్రీ ఒక తల్లిగా, భార్యగా, చెల్లి, అక్కగా ఆమె బాధ్యతలకు గుర్తుగా ఆమెను గౌరవిస్తూ ఈ వేడుక జరుపుకుంటారని తెలిపారు. మహిళ, బాలికల రక్షణ కొరకు దిశా యాప్, ఫోక్సొ చట్టం పై అవగాహన కలిగించారు.ఎస్ బి సి సి జిల్లా సభ్యులు, కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్, సార్డ్స్ సంస్థ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఏటా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ఐక్యరాజ్య సమితి ఒక థీమ్ ఏర్పాటు చేస్తుందని ఈ ఏడాది థీమ్‌గా "మహిళలు పెట్టుబడి పెట్టండి, ప్రగతిని వేగవంతం చేయండి' అనేది ఆర్థిక అసమర్థతను ఎదుర్కోవడమే లక్ష్యంగా నిర్ణయించిందని అన్నారు.బాల్య వివాహాల నిషేధ చట్టం, బాలల అక్రమ రవాణా,మహిళా హక్కులు చట్టాలపై అవగాహన కలిగించారు.గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మంద్రు ప్రవీణ్ కుమార్ మాట్లుడుతూ చదువుకున్న మహిళా ఇంటిలో ఉంటే ఆ కుటుంబం అన్ని విధాలా అభివృద్ధి చెందినట్లే అని అన్నారు. అందుకే ప్రభుత్వం అందించే పథకాలను బాలికలు సద్వినియోగం చేసుకొని ఆదర్శ మహిళలగా ఎదగాలని అవగాహన కలిగించారు.అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బాలికలకు చిత్రలేఖన పోటీలు నిర్వహించి గెలుపొందిన బాలికలకు మున్సిపల్ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సయ్యద్ హసీనా బేగం,ఐసిడిఎస్ సూపర్వైజర్ సుమతి, పారా లీగల్ వాలంటీర్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, టీచర్స్, కమ్యూనిటీ సోషల్ వర్కర్ సలోమి,న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీకి ఎర్రగొండపాలెం నియోజకవర్గం సింగా ప్రసాద్ రాజీనామా

- **ఎటువంటి సమాచారం లేకుండా కన్వీనర్‌గా ఉన్నా సింగా ప్రసాదును మార్చారు**
- **జిల్లా వాసి కాని వానికి కన్వీనర్ గా ఎలా నియమించారు**
- **స్నేహపూర్వకంగా వేరే పార్టీ వారిని కలిస్తే అది రాజకీయంగా చూసి పక్కన పెట్టిన వైనం**

**ఎర్రగొండపాలెం, మార్చి 7(శ్రీచక్ర) :**

ప్రకాశం జిల్లా ఎర్రగొండ పాలెం అసెంబ్లీ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ పదవికి పార్టీ సభ్యత్వానికి సింగా ప్రసాద్ రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని జిల్లా అధ్యక్షునికి పత్రిక విలేకరులకు అందించారు. సింగా ప్రసాద్ స్థానిక వాసిగా ఉండి ఎర్రగొండపాలెం బిజెపి కన్వీనర్ గా ఉండి ప్రజలకు వద్దకు బీజేపీ పార్టీని ముందుకు తీసుకు వెళ్తూ ఎంతో కష్టపడి పనిచేశారు 2022 స్థానిక ఎన్నికల్లో బిజెపి తరఫున జడ్పిటిసిగా పోటీ చేశారు కేవలం 10 నెలలు మాత్రమే బిజెపి కన్వీనర్ గా ఉంచి తనకు ఎటువంటి సమాచారం లేకుండా వేరొక కన్వీనర్ ని స్థానికుడు కానీ పల్నాడు జిల్లా చెందిన నాగేశ్వరరావుని ఎర్రగొండపాలెం బిజెపి కన్వీనర్ గా నియమించారని. స్థానిక వ్యక్తి కాని వారికి కన్వీనరుగా ఎలాగు నియమిస్తారని నాకు తెలియకుండానే కన్వీనరు గా మార్చడం విచారకరమని బిజెపి పార్టీలో ఉన్నా సింగా ప్రసాద్ అన్నారు. ఎర్రగొండపాలెం నియోజవర్గం భారతీయ జనతా పార్టీ సింగా ప్రసాదుని కాదని పల్నాడు జిల్లాకు చెందిన నాగేశ్వరావుకి కన్వీనరుగా బాధ్యతలు ఇవ్వడం ఎలా సాధ్యమని సింగాప్రసాద్ అన్నారు సింగా ప్రసాద్ భారతీయ జనతా పార్టీకి రాజీనామా ఇవ్వడం జరిగింది గత ఐదు సంవత్సరాల నుండి భారతీయ జనతా పార్టీ కోసం ఎంతో సేవలందించి పనిచేస్తున్న వ్యక్తిగా 2023 మార్చిలో అసెంబ్లీ కన్వీనర్ గా భారతీయ జనతా పార్టీ అప్పుడున్న రాష్ట్ర అధ్యక్షుడు సోము విర్రాజు అసెంబ్లీ కన్వీనర్ గా నియమించినప్పుడు నుండి భారతీయ జనతా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తున్న క్రమంలో బహుజన ఐక్యవేదిక తరపున కాంగ్రెస్ ఆఫీసుకు పోయినా అనే నెపంతో కావాలని తొలగించి పల్నాడు జిల్లా వినుకొండ వాస్తవ్యుడు కు భారతీయ జనతా పార్టీ తరఫున కన్వీనర్ గా ఇవ్వడం చాలా విచారకరమని నేను భావిస్తున్నాను అట్లాగే అతను కన్వీనర్ గా వచ్చిన దగ్గర నుండి సింగా ప్రసాద్ మనుషులు అని గ్రూపులు చేసి వారికి ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకుండా ముఠాలు కడుతూ ఉన్న నాగేశ్వరరావు పార్టీని భ్రష్ట పట్టిస్తున్నాడు అని మేమందరము భావిస్తూ ఎస్సీ మోర్చాలో ఉన్న వివిధ పదవుల్లో ఉన్న అందరం ఒకేసారి మూకుమ్మడిగా రాజీనామాలు సమర్పించడం జరుగుతుంది త్రిపురాంతకం ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ఉప్పలపాటి తిమోతి దోర్నాల ఎస్సీ మోర్చా సింగా వెంకటేశ్వర్లు ఎర్రగొండపాలెం ఎస్సీ మోర్షా అందుగుల యోగయ్య సింగా శ్యాము తదితరులు రాజీనామా చేసి జిల్లా అధ్యక్షులకు ఫ్యాక్స్ ద్వారా పంపడం జరుగుతుంది.





# నీటి బిందెలతో వెలుగొండ ప్రాజెక్టులో నీటిని పోస్తూ నిరసన తెలిపిన టిడిపి

**యర్రగొండపాలెం, మార్చి 7(శ్రీచక్ర) :**

అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టు, కాలువలు పూర్తయింది అంటూ జాతికి అంకితం చేసాము అని ఆర్భాటాలు చేసి జగన్ ప్రజలను మోసం చేశారు,10వేల మంది నిర్వాసితులను రోడ్డున పడేసి వారి శవాల దిబ్బపై పైలాన్ ఆవిష్కరించారు,దోర్నాల మండలంలోని వెలుగొండ ప్రాజెక్టు వద్ద నిన్న జగన్మోహన్ రెడ్డి వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశాం అంటూ చేసిన ఆర్భాటం ప్రజలను మభ్యపెట్టడమేనంటూ యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు , మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పశ్చిమ ప్రాంత ప్రజలు, రైతుల ఓట్లు దండుకోవడం కోసమే జగన్నాటకం ఆడుతున్నారని, వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే నీళ్లు ఇవ్వకుండా ఎలా పూర్తయింది అంటూ వ్యాఖ్యానించారు. నిన్న జరిగిన కార్యక్రమ ప్రదేశం వద్దకు వెళ్లి టిడిపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఎక్కడైనా ప్రాజెక్టు పూర్తి అయితే నీళ్లు ఇచ్చి జాతికి అంకితం చేస్తారని కానీ ఈ బట్టన్ల ముఖ్యమంత్రి పూర్తికాని ప్రాజెక్టు, పూర్తికాని కాలువలు ఉన్న వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశాననడం విడ్డూరం ఉందన్నారు. టిడిపి నాయకులు తమ వెంట తెచ్చుకున్న నీటి బిందెలను వెలిగొండ ప్రాజెక్టులోకి వదిలారు. వైసిపి నాయకులు అందరూ కలిసి మాలాగే బిందెలతో నీళ్లు తెచ్చి ప్రాజెక్టులో నీరు నింపుతారా అంటూ ప్రశ్నించారు... ఎప్పటికైనా తెలుగుదేశం పార్టీతోనే వెలుగొండ ప్రాజెక్టు పూర్తవుతుందని తెలిపారు. వైసిపి మాయమాటలు నమ్మి పరిస్థితిలో ప్రజలు లేరని, వచ్చే ఎన్నికలలో వైసిపి ఎమ్మెల్యేలను చిత్తుచిత్తుగా ఓడించి నీ జగన్ నాటకానికి తెర దింపుతారని తెలిపారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం మార్కాపురం నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఘనంగా నిర్వహించిన మహిళా దినోత్సవం



**చీరాల, మార్చి 7(శ్రీచక్ర) :**

చీరాల మండలం వాడరేవులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ హెడ్ మాస్టర్ కె. శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...గురువారం మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులును సత్కరించామన్నారు.సృష్టికి మూలం స్త్రీ అని స్త్రీ లేనిదే మన మనుగడ లేదు అని అన్నారు. ఎక్కడైతే స్త్రీలు గౌరవించ బడతారో ఆ ప్రాంతం సస్యశ్యామలంగా ఉంటుందని విద్యార్థలందరూ చిన్న తనం నుంచే స్త్రీలను గౌరవించి వారికి సమాజంలో ఉన్నత స్థానాన్ని కల్పించాలని అన్నారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయులుకు సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో పి.రాధారాణి, జయ ప్రద, రమాదేవి,నళిని కుమారి,వసుంధర, రామంజనీదేవి,మంజుల దేవి,రుతుంబి,సునీత, చిరంజీవి, శివపార్వతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ముస్లిం ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కరణం బలరాం



**చీరాల, మార్చి 7(శ్రీచక్ర) :**

చీరాల మున్సిపాలిటీ పరిధి ఎల్ బి ఎస్ నగర్ లో షాధి ఖానవద్ద ముస్లింలు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి,మరియు ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకు వైసిపి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందించిందని అన్నారు.ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీలకు వైసిపి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.రాబోయే ఎన్నికల్లో అందరూ కలిసి కట్టుగా పనిచేసి జగన్మోహన్ రెడ్డి ని మళ్ళీ ముఖ్యమంత్రి ని చేసుకోవాలని అన్నారు.సంక్షేమ పథకాలు అందించడంలో రాష్ట్రం మొదటి స్థానంలోఉందన్నారు.ఈకార్యక్రమంలో చైర్మన్ జంజనం శ్రీనివాసరావు,వైస్ చైర్మన్ బోనిగల జైసన్ బాబు,షేక్ సలీమ్,షేక్ మొహమ్మద్,అబ్దుల్ రహీం,వలి, షేక్ నాగుర్ భాష,షేక్ జవాబు,షేక్ సుభాని,సయ్యద్ అమీర్,షేక్ బుడే,అల్తాఫ్ బాయ్,పటాన్ రహమతుల్లా,షేక్ సత్తార్,షేక్ మకుం భాష,షేక్ అబ్దుల్,షేక్ ఖాదర్బాషా,షేక్ బుజ్జి షేక్ జిలాని షేక్ సయ్యద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష సామాగ్రిని పంపిణీ చేసిన ఇర్రి కృష్ణారెడ్డి

## దాత కృష్ణారెడ్డిని అభినందించిన యాదాల, సైదు బాబు



**పామూరు, మార్చి 7(శ్రీచక్ర) :**

పామూరు ప్రభుత్వ వనత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థులకు ఫ్యాడ్లు, పెన్నులు ఇతరత్రా పరీక్ష సామాగ్రిని పంపిణీ చేసిన వైఎస్ఆర్సిపి జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఇర్రి కృష్ణారెడ్డి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పట్టణ ఉపసర్పంచి యాదాల వెంకట సాయి కిరణ్, సబ్ ఇన్స్పెక్టర్ ఎం సైదుబాబు లు మాట్లాడుతూ పరీక్షా సమయంలో విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన పరీక్షా సామాగ్రిని పంపిణీ చేసిన దాత కృష్ణారెడ్డిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏం సి వైస్ చైర్మన్ షేక్ బుజ్జి భాయ్, ఒగురి ఏడుకొండలు, షేక్ నాయబ్ రసూల్, మితికాల నారాయణ, సిద్ధవటం అనేంద్ర, షేక్ కాలేషా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సిద్ధం సన్నాహక సభ





**యర్రగొండపాలెం, మార్చి 7(శ్రీచక్ర) :**

ఈనెల 10 న సిద్ధం సన్నాహక కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెంలోని తన క్యాంప్ కార్యాలయంలో వైసీపీ నాయకులతో సమావేశం నిర్వహించిన యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్. ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీ లు, జడ్పీటీసీ, ఎంపీపీ, సచివాలయం కన్వీనర్లు,మండల కన్వినర్ మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటన కోసం హెలిప్యాడ్ మరియు సభా స్థలం పరిశీలించిన ఎరిక్షన్ బాబు





**యర్రగొండపాలెం, మార్చి 7(శ్రీచక్ర) :**

యర్రగొండపాలెం నియోజకవర్గంలో నుంచి ఈ నెల 11 నుండి ప్రారంభం అయ్యే టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రజాగళం కార్యక్రమం సందర్భంగా ఏర్పాట్లలో భాగంగా హెలిప్యాడ్ మరియు సభా స్థలం పరిశీలించిన యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దూపాడు నూతన సర్పంచ్ వై అనూష





**యర్రగొండపాలెం, మార్చి 7(శ్రీచక్ర) :**

త్రిపురాంతకం మండలం దూపాడు గ్రామ పంచాయితి నూతన సర్పంచ్ గా పదవీ భాద్యతలు స్వీకరించిన ఎనిబెర అనూష. అధికారిక నియామక పత్రాన్ని అందించిన త్రిపురాంతకం యం పి పి కోట్ల సుబ్బారెడ్డి, యం పిడిఓ. ఈ కార్యక్రమంలో ఆళ్ళ నాసర్ రెడ్డి దూపాడు పంచాయితి సెక్రెటరీ శ్రీనివాస రావు, వి ఓ పి ఆర్ డి మురళి మోహన్ పాల్గొన్నారు. అనంతరం దూపాడు పంచాయితి సచివాలయంలో భాద్యతలను స్వీకరించడం జరిగింది.

## ఘనంగా కె.జి.ఆర్.ఎల్ ఫార్మశీ " కళాశాలలో నేషనల్ ఫార్మసిస్ట్ ఎడ్యుకేషనల్ డే వేడుకలు

- **ప్రొఫెసర్ ఎమ్. ఎల్. షారోఫ్ జన్మదినాన్ని నేషనల్ ఫార్మసిస్ట్ ఎడ్యుకేషనల్ డే గా జరుపుకోవటం జరుగుతుంది.**
- **డైరెక్టర్. డా.కె. నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్. డా.డి.రాఘవ**

**భీమవరం, మార్చి 7 (శ్రీచక్ర) :**

పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో గల ది భీమవరం ఎడ్యుకేషనల్ సొసైటీ " ఆధ్వర్యంలో నడుపబడుచున్న " కె.జి.ఆర్.ఎల్ ఫార్మశీ " కళాశాలలో ప్రొఫెసర్ ఎమ్. ఎల్. షారోఫ్ జన్మదినం సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఎన్ఎస్–ఎస్ అధ్యక్షులైన జాకోబ్ ఇస్సాక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డైరెక్టర్. డా . కె. నాగేశ్వరరావు,మాట్లాడుతూ ప్రొఫెసర్ ఎమ్. ఎల్. షారోఫ్ జన్మదినాన్ని నేషనల్ ఫార్మసిస్ట్ ఎడ్యుకేషనల్ డే గా జరుపుకోవటం జరుగుతుంది.పేర్కొన్నారు. డైరెక్టర్. డా . కె. నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్. డా. డి. రాఘవ ప్రొఫెసర్ ఎమ్. ఎల్. షారోఫ్ గురించి మాట్లాడుతూ ఆయన చేసిన కృషి మరియు ఆయన సాధించిన ఖ్యాతి గురించి వివరించి విద్యార్థిని విద్యార్థులకి ఆయన తరుపున విద్యా పాటవాలను మరియు వారు జీవితంలో అత్యున్నత స్థానానికి వెళ్ళటానికి ఎలా కృషి చెయ్యాలి అనే విషయం గురించి విశ్లేశించారు. ప్రొఫెసర్ ఎమ్. ఎల్. షారోఫ్ ఫార్మశీ విద్యా విధానంలో తీసుకొచ్చిన కొత్త విధి విధానాలను వాటి గురించి క్లుప్తంగా వివరించారు. ఫార్మా విద్యకు ప్రస్తుత కాలం లో అత్యున్నత స్థానం ఉన్నదని మంచి మార్గంలో ప్రతీ విద్యార్థి కృషిచేస్తే అత్యున్నత స్థానాన్ని చేరుకుంటారు అని డైరెక్టర్. డా . కె. నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్. డా. డి. రాఘవ మాట్లాడుతూ వారి వ్యక్తిగత భావాలని వారి వెల్లడించారు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి . కె . నిర్మల మరియు ఎన్ఎస్ఎస్ అధ్యక్షులైన జాకోబ్ ఇస్సాక్ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.








## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**యర్రగొండపాలెం, మార్చి 7(శ్రీచక్ర) :**

ప్రకాశం జిల్లా త్రిపురాంతకం సర్కిల్ పోలీస్ స్టేషన్ ను జిల్లా యస్పి పరమేశ్వర రెడ్డి గురువారం రాత్రి సందర్శించారు. దర్శి డియస్పి అశోక్ వర్ధన్, సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, యస్ఐ సాంబ శివయ్యలు పూల బుకేతో స్వాగతం పలికారు. అనంతరం స్టేషన్ లోని రికార్డులను తనిఖీ చేశారు. కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## ముటుకులలో భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం



**యర్రగొండపాలెం, మార్చి 7(శ్రీచక్ర) :**


ప్రకాశం జిల్లా పుల్లలచేరువు మండలం ముటుకుల గ్రామంలో గురువారం రాత్రి టీడీపీ ఆధ్వర్యంలో భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఏరిక్షన్ బాబు పాల్గొన్నారు. టిడిపి ఆరు గ్యారంటీ లను ప్రజలకు వివరించి బ్రోచర్లను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమం లో జనసేన మండల కన్వీనర్ మరియు ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మ్యాన్ మిస్సింగ్ కేసు నమోదు

**ఆచూకీ తెలిపిన వారికి తగిన బహుమతి**

**పాలకోడేరు ఎస్ఐ నాళం శ్రీనివాసరావు**

**భీమవరం/పాలకోడేరు, మార్చి 7 (శ్రీచక్ర) :**



పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల గొల్లలకోడేరు గ్రామానికి చెందిన వేగేస్నా విజయభాస్కర్ రాజు రాజు(72,) ఫిబ్రవరి 20వ తేదీన ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి మళ్ళీ తిరిగి రాలేదని విజయ భాస్కరరావురాజు కుమారుడు వేగెస్నా లీలా రామకిషోర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాన్ మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు పాలకోడేరు ఎస్సై నాళం శ్రీనివాసరావుగురువారం తెలిపారు. తప్పిపోయి భాస్కర్ రాజు ఆచూకీ తెలిపిన వారికి బహుమతి అందజేయడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.ఆచూకీ తెలిసినవారు ఈ కింది ఫోన్ నెంబర్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 9440796650.

## ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాలను కలిసిన గౌడ సంఘం నాయకులు

**బీసీలంతా ఐక్యమై గెలుపు కోసం అహర్నిశల శ్రమిస్తాం.**





**భీమవరం/పాలకోడేరు, మార్చి 7 (శ్రీచక్ర) :**

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం వైసిపి పార్లమెంట్ అభ్యర్థిని గూడూరి ఉమాబాల ను గురువారం భీమవరం ఆమె కార్యాలయం వద్ద పాలకోడేరు గౌడ సంక్షేమ సంఘం పెద్దలు, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి ,శాలువా సత్కరించి అభినందనలు తెలుపారు.. నరసాపురం ఎంపీ అభ్యర్థినిగా తొలిసారి బీసీ మహిళలకు అవకాశాన్ని కల్పించటం పై హర్షం వ్యక్తం చేస్తూ.. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.. బీసీలంతా ఐక్యమై ఉమాబాలను గెలిపించుకుంటామని ధీమా ఆమెకువ్యక్తం చేస్తూ ఆమెకు మద్దతు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు అంగర సుబ్బారావు, యిర్రింకి శ్రీనివాస్, అధ్యక్షులు. కారింకి సాయిబాబు ఉపాధ్యక్షులు. చిటకన పుల్లయ్య కార్యదర్శి. బెజవాడ సుబ్బారావు, సహాయ కార్యదర్శి తొంటా చిన సత్యనారాయణ.. కారింకి వెంకట సత్యనారాయణ అత్తిలి వెంకటేశ్వరరావు పండు కారంకి చిన్న నాగేశ్వరరావు మాదు పెద్దిరాజు కారింకి శ్రీనివాసు చిటికెన రమేష్ ఇర్రింకి వెంకట సురేష్ స్వామి బొర్ర సూర్యనారాయణ.

## శివరాత్రి పండుగకు ముస్తాబైన గాదె రామలింగేశ్వర స్వామి ఆలయం

**చింతూరు, మార్చి7(శ్రీచక్ర):**



శివరాత్రి పండుగ సందర్భంగా చింతూరు మండలం చట్టి గ్రామంలోని గాదె రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని చట్టి యువత ముస్తాబు చేశారు.గాదె రామలింగేశ్వర స్వామి ఆలయ పరిసరాలను ఆలయ కమిటీ సభ్యులు విద్యుత్ దీపాలతో అలంకరించారు.గాదె రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహిస్తారు.ఈ ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివుని ఆశీస్సులు పొందుతారు.శివరాత్రి సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలను ఆలయ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.

# ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో "నేషనల్ లెవెల్ కాంక్రీట్ కేనో కార్నివాల్ ఛాలెంజ్-2కె 24"

**భీమవరం, మార్చి 7 (శ్రీచక్ర) :**







డా. బి.వి. రాజు ఫౌండేషన్ మరియు విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ, భీమవరం విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లోని డిపార్ట్మెంట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ నందు గురువారం నేషనల్ లెవెల్ కాంక్రీట్ కేనో కార్నివాల్ ఛాలెంజ్ – 2కె 24" కార్యక్రమము ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మంగం వేణు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వేణు మాట్లాడుతూ ఈ పోటీ విద్యార్థులకు సవాలుతో కూడిన ప్రాజెక్ట్ అని, దీని ద్వారా తరగతిలో నేర్చుకున్న సిద్ధాంతాలను మరియు ఆలోచనలను వర్తింపజేయడానికి అవకాశాన్ని అవకాశము లభించడంతోపాటు వారి విద్యను గొప్పగా ప్రోత్సహించే హ్యాండ్–ఆన్ అనుభవం అని అన్నారు. ఇంజనీరింగ్ నైపుణ్యం, హైడ్రో డైనమిక్ డిజైన్,రేసింగ్ టెక్నిక్‌లను మిళితం చేసే ఈ అనుబంధ పోటీ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు బాగా సహాయపడుతుంది తెలియజేశారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ దశిక సూర్యనారాయణ మాట్లాడుతూ కాంక్రీట్ కేనో పోటీ కేవలం ఒక కార్యక్రమం కాదని ఇది మా కళాశాల నిర్వచించే వినూత్న స్ఫూర్తికి ప్రతిబింబం అని అన్నారు. ఇంజనీరింగ్‌లోని ఏదైనా బ్రాంచ్‌లో రాణించాలంటే, విద్యార్థులకు విజన్, లోతైన జ్ఞానం, సామాజిక సమస్యలపై ఆచరణాత్మక అవగాహన అభిరుచి ఉండాలి అని, ఈ రకమైన పోటీలు వారి కెరీర్‌ను నిర్మించడంలో సహాయపడతాయి అని అన్నారు.శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కె వి విష్ణు రాజు మాట్లాడుతూ కాంక్రీట్ తో తేలికైన పడవను తయారుచేయుట మరింత హైడ్రోడైనమిక్ సాఫ్ట్‌వేర్ బోట్‌ను రూపొందించడానికి, ఎలా ఉపయోగించాలో విద్యార్థులు నేర్చుకోవడం ఈ పోటీ యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు. ప్రసుతకాలంలో చాలా మంది విద్యార్థులు కంప్యూటర్ సైన్స్ కు అనుబంధ బ్రాంచ్లను మాత్రమే ఇష్టపడుతున్నారని, ఇది చాలా ఇంజనీరింగ్ కాలేజీలలో కోర్ బ్రాంచ్‌ల పట్ల స్వల్ప నిర్లక్ష్యానికి దారితీస్తుందని, కానీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ అన్ని బ్రాంచ్లకు సమాన ప్రాముఖ్యతనిస్తుంది అని అన్నారు. అదేవిధంగా బ్రాంచ్‌ల మధ్య సరిహద్దులు తుడిచిపెట్టుకుపోతున్నందున ప్రతి బ్రాంచ్ విద్యార్థి ఇతర బ్రాంచ్‌లోని కొన్ని ప్రాథమిక భావనలపై పరిజ్ఞానం కలిగి ఉండాలి అని సూచించారు . ఈ రోజుల్లో సివిల్ ఇంజనీరింగ్ అనేది సివిల్ ఇంజనీరింగ్ మాత్రమే కాదని, మెకానికల్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కోడింగ్ మొదలైనవి కూడా మిళితమై ఉన్నియని అని అన్నారు. కాంక్రీట్ కేనో కార్నివాల్ ఛాలెంజ్ వంటి పోటీలు డిపార్ట్మెంట్‌కు ప్రైడ్ తీసుకురావడానికి విద్యార్థుల ఆసక్తి ని పెంపొందించడానికి అని అన్నారు. ఈ రకమైన పోటీలను నాలుగు సంవత్సరాల క్రితం మొదటిసారిగా విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీలో ప్రతిపాదించారాని మా ఇంజనీరింగ్ కళాశాలలు విజయవంతంగా నిర్వహించాయి అని అంటూ ఈ రకమైన కాంక్రీట్ కేనో పోటీలను అమెరికాలోని ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయం, అమెరికన్ సివిల్ ఇంజనీరింగ్ సొసైటీ సహకారంతో 1971లోనే నిర్వహించిందని తెలియజేశారు. శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ జాయింట్ సెక్రటరీ కె సాయి సుమంత్ మాట్లాడుతూ సొసైటీ ఫర్ ఆటోమొబైల్ ఇంజనీర్స్ ( ఎస్ ఏ ఈ ) నిర్వహించే బి ఏ హెచ్ ఏ పోటీలను సౌత్ ఇండియాలో తొలిసారిగా తమ ఇంజనీరింగ్ కళాశాల బివిఆర్ఐటి – తెలంగాణలో నరసాపూర్ లో నిర్వహిస్తోందని గర్వంగా తెలియజేశారు. అదేవిధంగా ఈ పోటీలో పాల్గొనుటకు వివిధ కళాశాలల నుండి విచ్చేసిన విద్యార్థులను స్వాగతించి, అభినందించారు. ఐ.ఐ.టీ.– తిరుపతి డాక్టర్ బి.జానకి రామయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన సమాజ అభివృద్ధి, ప్రగతిలో సివిల్ ఇంజనీర్లు కీలకపాత్ర పోషిస్తారని, సమాజ భౌతిక పునాదులను రూపొందించడంలో సివిల్ ఇంజనీర్లదే కీలకపాత్ర అని అన్నారు. భవిష్యత్తులో పెరుగుతున్న జనాభాకు అవసరమైన మౌలిక సదుపాయాల అవసరాలను తీర్చడంలో సివిల్ ఇంజనీర్లు కీలక పాత్ర పోషిస్తారు అని అన్నారు. అనంతరం సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ టీమ్ మొత్తానికి జాతీయ స్థాయిలో విద్యార్థులకు ఇంత మంచి హ్యాండ్ ఆన్ ఎక్స్‌పీరియన్స్ పోటీలు నిర్వహించినందుకు మానేజ్మెంట్ మెంబెర్స్, డైరెక్టర్, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌ని అభినందించారు. కాకినాడ మెరైన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె వి కె పల్లారావు మాట్లాడుతూ సముద్ర మట్టం పెరుగుదల, పెరిగిన తుఫాను తీవ్రత మరియు మరింత తరచుగా జరిగే తీవ్రమైన వాతావరణ సంఘటనలు వంటి వాతావరణ మార్పులకు సంబంధించిన మౌలిక సదుపాయాల సవాళ్లను పరిష్కరించడంలో ఇటువంటి పోటీలు కీలక పాత్ర పోషిస్తాయి అని అన్నారు. స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ సంస్థలు రాబోయే సంవత్సరాల్లో ఈ రంగులో ఎక్కువ మంది సివిల్ ఇంజనీర్లు చేరాలని ఆశించవచ్చని ఆయన అన్నారు.కన్వీనర్ వి.వి.వై.శర్మ పోటీలపై సవివరమైన నివేదికను అందజేస్తు, డిజైన్ ఆవిష్కరణ, బిల్డ్ క్వాలిటీ మరియు ఆన్–వాటర్ పెర్ఫార్మెన్స్‌తో సహా వివిధ ప్రమాణాల ఆధారంగా ఫీల్డ్‌లోని అనుభవజ్ఞులైన నిపుణులతో కూడిన జడ్జింగ్ ప్యానెల్ బోట్‌లను అంచనా వేసింది అని తెలియజేశారు. సైద్ధాంతిక పరిజ్ఞానం మరియు ఆచరణాత్మక అనువర్తనం యొక్క విజయవంతమైన కలయికను హైలైట్ చేస్తూ, బోట్లు నీటిలో నావిగేట్ చేస్తున్నప్పుడు పోటీ తీవ్రమైన క్షణాలను చూసింది అని అన్నారు. ఈ పోటీలలో మొత్తం 16 బృందాలు పాల్గొంటున్నాయి అని, విజేతలకు నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రాలు అందజేయబడతాయి అని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ పోటీలు నిర్వహించుటకు తమను ప్రోత్సాహించిన విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ శ్రీ. కె వి విష్ణురాజు , వైస్ చైర్మన్ .రవిచంద్రన్ రాజగోపాల్ , సెక్రటరీ శ ఆదిత్య విస్సం , జాయింట్ సెక్రటరీ కె సాయి సుమంత్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ దశిక సూర్యనారాయణ ప్రిన్సిపాల్ డాక్టర్ మంగం వేణు కి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ లక్ష్మి, వివిధ విభాగాధిపతులు, బోధన మరియు సహాయక సిబ్బంది, అడ్మినిస్ట్రేటివ్ డిపార్ట్మెంట్, విద్యార్థులు మరియు వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# విష్ణు కాలేజీ అఫ్ ఫార్మసీ వార్షికోత్సవ వేడుకలు




- **వైద్య రంగంలో ఫార్మాసిస్టుల సేవ చాలా ప్రముఖమైనది.**
- **డాక్టర్ పి ఆర్ కె వర్మ.**

**భీమవరం, మార్చి 7 (శ్రీచక్ర) :**

పద్మశ్రీ డాక్టర్ బీ వీ రాజు ఫౌండేషన్ వారి శ్రీ విష్ణు ఫార్మసీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ పి అర్ కె వర్మ , చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ , ఇంపీరియల్ హాస్పిటల్స్, శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ అండ్ డాక్టర్ బీ వీ రాజు ఫౌండేషన్ చైర్మన్ కే వీ విష్ణు రాజు జాయింట్ సెక్రటరీ శ్రీ సాయి సుమంత్ లు కార్యక్రమనికి హాజరయ్యారు ఈ సందర్భంగా డాక్టర్ పి అర్ కె వర్మ మాట్లాడుతూ వైద్య రంగంలో ఫార్మాసిస్టుల సేవ చాలా ప్రముఖమైనది అని తెలిపారు. వైద్య రంగంలో ఫార్మకోజెనోమిక్స్ (ఫార్మాకాగేనామిక్స్ – టైలర్డ్ ప్రేసిషన్ మెడిసిన్), తెరణోస్టిక్స్ (తెరనోష్టిక్స్ ), ల్యాబ్ ఆన్ చిప్ (ల్యాబ్ ఆన్ చీప్ ), డిజిటల్ పిల్ (డిజిటల్ పిల్ ), వేర్అబుల్ సెన్సార్లు (వెయిరెబుల్ సెన్సర్స్ ), 3 డీ టాబ్లెట్ (3 డి టాబ్లెట్ ), రెజెనెరేటివ్ మెడిసిన్ (రిజనరేటివ్ మెడిసిన్ ) వంటి నూతన సాంకేతికతలు రానున్నాయని వీటి పరిశోధన , ఉత్పత్తి మరియు వినియోగంలో ఫార్మాసిస్టులు కీలక పాత్ర పోషించనున్నారు అని తెలిపారు. కే వీ విష్ణు రాజు మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులు నూతన సాంకేతికతను అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా అయన మాట్లాడుతూ నోవో నోర్డిస్క్ అను బహుళ జాతి సంస్థ (మల్టీ నేషనల్ కంపెనీ ) నూతనంగా ఆవిష్కరించిన రెండు ఔషధాల వల్ల డెన్మార్క్ దేశ స్థూల జాతీయ ఉత్పత్తి (జీడీపీ ) రెండు శాతం (2 %) పెరిగింది అని తెలిపారు. భారత దేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశంలో సాంకేతిక నైపుణ్యానికి కొదువలేదని ,ఫార్మాసిస్టులు నూతన ఆవిష్కరణల ద్వారా దేశ జాతీయ ఉత్పత్తి పెంపుదలకు కారణం కాగలరని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే ఎస్ నటరాజ్ గారు మాట్లాడుతూ విద్యార్థులకు ఫార్మా రంగంలో విశేష అవకాశాలు ఉన్నాయని వాటిని విద్యార్థులు కళాశాల అందించే సదుపాయాలతో అందుకో వాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల యాన్యువల్ రిపోర్ట్ ను సమర్పించారు. ఈ వార్షికోత్సవ సంబరాలలో భాగంగా చదువులలో మరియు ఆటల నందు ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ మరియు షిల్డ్ అందించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు , క్యాంపస్ లోని వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్,అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జరిగిన జిల్లా స్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**భీమవరం, మార్చి 7 (శ్రీచక్ర) :**

గురువారం స్థానిక అల్లూరి సీతారామరాజు కల్యాణ మండపంలో మహిళ అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పిడి బి.సుజాత రాణి అధ్యక్షతన జిల్లా స్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా రాష్ట్ర మహిళా కమీషను సభ్యురాలు బూసి వినీత పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తితో రాణించాలన్నారు. ఆడపిల్లను రక్షించండి, ఆడపిల్లను చదివించండి, బాల్య వివాహాలు వద్దు చదువే ముద్దు అని అన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు ఆలోచించి మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలను పెంచాలన్నారు.మన రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలకు, బాలింతలకు, మహిళలకు, ఎన్నో మంచి కార్యక్రమాలు అమలు చేస్తుందని ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మహిళా కమీషను సభ్యురాలు బూసి వినీత అన్నారు. జిల్లా మహిళ అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ పిడి బి.సుజాత రాణి మాట్లాడుతూ ప్రతి సంత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామని, ఈ సంత్సరం నినాదం మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చేందాలని చెప్పడమే కాకుండా చేతల్లో చేసి చూపించాలి అనే నినాదంతో ఈ వేడుక జరుపుకుంటున్న మని పిడి బి.సుజాతా రాణి అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకటరమణ మాట్లాడుతూ స్త్రీలు ఎక్కడయితే గౌరవించబడతారో అక్కడ సమాజం బాగుంటుదన్నారు, గ్రామీణ ప్రాంతాల్లోనీ మహిళలు వారి హక్కుల కోసం తెలుసుకోక చాలా ఇబ్బందులు పడుతున్నారని, వారికి అవగాహన కల్పించాలని ఐసిడియస్ అధికారులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటరు డా.యస్ కీర్తి కిరణ్, జిల్లా ఇమ్యునజేషన్ అధికారి డా.దేవ సుధా లక్ష్మి, దిశ పోలీస్ స్టేషను ఎస్ఐ సి.హెచ్. విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, సి.డి.పి.ఓ.లు, సూపర్ వైజర్లు, అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు, మహిళలు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లోనూ ఎందుకు రావాలి

- **వైద్య ఆరోగ్యశాఖ డీజీవో దేవ సుధ**

**భీమవరం, మార్చి 7 (శ్రీచక్ర) :**



మహిళ లందరూ సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో ముందుకు వెళితేనే అన్నింటా సమాన హక్కులు అమలు అయినప్పుడు మాత్రమే సమాజ అభివృద్ధి జరుగుతుందని వైద్య ఆరోగ్యశాఖ డీజీవో దేవ సుధ మున్సిపల్ కమిషనర్ శ్యామల అన్నారు. ఈ సందర్భంగా ఐద్వా యూటీఎఫ్ శ్రామిక మహిళ రంగాల ఆధ్వర్యంలో త్యాగరాజు భవనంలో మహిళా సాధికారత సమాజ అభివృద్ధి అనే అంశంపై అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సెమినార్ నిర్వహించారు.ఈ సెమినార్ కు శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ డి కళ్యాణి అధ్యక్షత వహించారు . ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి శ్యామల సుధా మాట్లాడుతూ స్త్రీలు గడప దాటిన రోజుల నుంచి ఆకాశానికి ఎగిసిరి తమ సత్తా నిరూపించుకునే స్థాయికి ఎదిగారని అన్నారు తక్కువ కాదని చెప్పి నిరూపించుకోవడం జరుగుతుందని, మహిళలంతా తమ హక్కుల కోసం ముందుకు రావాలని చెప్పి అన్నారు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పి పూర్ణ మాట్లాడుతూ అన్నింటి మహిళలు ముందుకు నడుస్తున్నప్పటికీ నేటికీ సమాజంలో మహిళ రెండోసారి పరిగణింప పడుతుందని ఉపాధి సామాజంలో రాజకీయ రంగాల్లో కూడా సమాన హక్కులు ఉంటేనే అభివృద్ధి సాధ్యమని స్త్రీ పురుషులు ఇద్దరూ సమానంగా చూసే రోజునే ఈ పరిస్థితి నెలకొంటుందని దేశం అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తుందని చెప్పి అన్నారు వైద్యారోగ్య శాఖ డిపిహెచ్ఎంఓ వెంకటరత్నం వారు మాట్లాడుతూ స్త్రీలు నేటి సమాజంలో అధైర్యంగా కాక ధైర్యంగా ముందుకు నడవాలని వారు వారి మీద జరుగుతున్నటువంటి అకృత్యాలకు ప్రశ్నిస్తూ ముందుకు రావాలని విద్యలో ముందుకు వచ్చినప్పుడు మాత్రమే వారి హక్కులని సాధించుకోగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మి అంగన్వాడి భక్త సంఘాల పరిస్థితి యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి మహాలక్ష్మి డ్వాక్ర యానిమేటర్స్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోవిందమ్మ మదర్సా కమిటీ కన్వీనర్ మరియా భీమవరం రెండవ వార్డు కౌన్సిలర్ పాలవెల్లిమంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు వరలక్ష్మి ఐదవ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ ఉదయ్ కుమారి అంగన్వాడి నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కన్వీనర్ వెంకటలక్ష్మి తదితరులు నాయకత్వం వహించారు.

## భీమవరం కలెక్టరేట్‌లో మహిళా దినోత్సవం



భీమవరం, మార్చి 7 (శ్రీచక్ర) :

సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర వెలకట్టలేనిది జిల్లా ఐసిడియస్ అధికారి బి.సుజాత రాణి అన్నారులి. గురువారం జిల్లా కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు -2024 ఏపిజెఏసి అమరావతి మహిళా విభాగం జిల్లా ఐసిడియస్ అధికారి అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. మహిళలు అభివృద్ధి చెందితేనే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, కుటుంబాలు అభివృద్ధి చెందితే , రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని పేర్కొన్నారు. అందుకే మహిళలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తూ ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తున్నాయన్నారు. గతంతో పోల్చితే విద్య, స్వేచ్ఛ, సమానత్వం పరంగా మహిళలు ఎంతో అభివృద్ధి చెందారన్నారు.విద్యకోసం రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.ప్రతి పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా అంతర్జాతీయ దినోత్సవం రోజున మహిళల త్యాగాలు, విజయాలను గుర్తించేందుకు, మిగతా మహిళలకు మంచి స్ఫూర్తి కలుగుతుందని జిల్లా ఐసిడియస్ అధికారి బి.సుజాత రాణి అన్నారు. జిల్లా వివిధ శాఖలకు చెందిన 10 మంది మహిళా ఉద్యోగుల పురస్కార జ్ఞాపికలను, జిల్లా కలెక్టరేటులో 12 మంది మహిళా విఆర్వోలకు మెడల్స్ ను పురపాలక సంఘం కమీషనరు యం.శ్యామల అందజేశారు. ఈ కార్యక్రమంలో భీమవరం పురపాలక సంఘం కమీషనరు యం.శ్యామల, ఏపిజెఏసి మహిళా విభాగం ఛైర్పర్సన్ వై.నాగమణి, కార్యదర్శి ఆర్. శ్యామల, ఏపిఆర్ యస్ఏ రాష్ట్ర నాయకురాలు యస్. జీవన రాణి,జిల్లా ప్రెసిడెంటు యస్.శివ శంకర్, కోశాధికారి బి.అరుణ, జిల్లా కలెక్టరేటు వివిధ శాఖల మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారు

- 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి పి. సత్యా దేవి






భీమవరం, మార్చి 7 (శ్రీచక్ర) :

మార్చి 8 ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక 3వ అధనపు జిల్లా కోర్ట్ హాల్ నందు భీమవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 3వ అధనపు జిల్లా న్యాయమూర్తి పి. శ్రీ సత్యా దేవి పాల్గొని ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని, స్త్రీ తనకున్న బాధ్యతలను హక్కులను సక్రమంగా ఉపయోగించుకుంటూ, సమాజంలో, కుటుంబంలో ఒక ప్రత్యేకతను కలిగి ఉండాలి. సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులకు మార్గదర్శకంగా ఉండాలన్నారు. దేశ సంస్కృతిని, సాంప్రదాయాన్ని మర్చిపోకుండా, కోడలిగా, తల్లిగా, భార్యగా కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూ తాము ఎంచుకున్న వృత్తిలో నైపుణ్యాన్ని కలిగి ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. మహిళా న్యాయవాదులు న్యాయమూర్తి చే కేక్ కట్ చేయించారు. బార్ అసోసియేషన్ కార్యవర్గం ఆధ్వర్యంలో న్యాయమూర్తి ని మహిళా న్యాయవాదులను మెమెంటో, పుష్పగుచ్ఛాల తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు బి. అప్పల స్వామి, ఎ. పవన్ కుమార్, జి. సురేష్ బాబు, డి. ధనరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. వెంకట రమణ మరియు కార్యవర్గ సభ్యులు, మహిళా న్యాయవాదుల ప్రతినిధి జి. ఉమా రాణి, న్యాయ శాఖ మహిళా ఉద్యోగులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు .

# జగనన్న మెనిఫెస్టో మరో బ్లాక్ బస్టర్ : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

- ఎన్నికల వేళ ప్రజలు గుర్తుచ్చే వారిని నమ్ముతారా
- సంక్షేమాన్ని, అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి
- సంగం పారిశ్రామికాభివృద్ధికి కృషి
- సిద్ధం సభకు 15 వేల జనసమీకరణ
- రూ.1.35 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం.




సంగం, మార్చి 7 (శ్రీచక్ర) :

2019 ఎనికల సమయంలో జగనన్న ప్రకటించిన మెనిఫెస్టోలో 99 శాతం హామిలను నెరవేర్చారని, ఈ నెల 10వ తేది సిద్ధం సభలో మెనిఫెస్టో ప్రకటించే అవకాశముందని, అది ప్రజలందరికి మరో బ్లాక్ బస్టర్ కానుందని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన సంగంలో గురువారం రూ.1.35 కోట్లతో నూతనంగా నిర్మించి సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి హాజరయ్యారు. సంగంకు వచ్చిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, యువత ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి ఎమ్మెల్యే మేకపాటి లాంఛనంగా ప్రారంభోత్సవం నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు నమ్మి అధికారం ఇస్తే వారి సంక్షేమాన్ని, అభివృద్ధిని మరిచి నాలుగున్నర సంవత్సరాలు ప్రజలను మరిచి ఎన్నికల వేళ ప్రజలు గుర్తుచ్చే వారిని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని, అధికారం వచ్చిన మొదటి రోజు నుంచే సంక్షేమాన్ని , అభివృద్ధిని ప్రజలకు అందించిన జగనన్న వెంటే నడిచేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఇచ్చిన హామిలన్ని అమలు చేసి మాట తప్పనినేతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కీర్తి గడించారని, ప్రజాసంక్షమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పాలనను అందిస్తున్నారని తెలిపారు. జగనన్న పాలనలో ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని అన్నారు. ప్రతిపక్ష పార్టీ అధికారంలో ఉన్న సమయంలో నాలుగున్నర సంవత్సరాల పాటు ప్రజల అభివృద్ధిని మరిచారని, ఆఖరి ఆరు నెలల్లో చెయ్యలేని హామిలు ఇచ్చి పసుపు కుంకుమల పేరుతో మహిళలను మోసం చేశారని, డ్వాక్రా మహిళలను రుణమాఫీహామితో మోసం చేయడంతో వారు మరింత కృంగిపోయారని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో చెప్పిన ప్రతి హామిని నెరవేర్చారని, దీంతో ప్రజలందరికి జగనన్నపై నమ్మకం ఏర్పడిందని వివరించారు. మేదరమెట్లలో ఈ నెల 10న జరిగే సిద్ధం సభలో మెనిఫెస్టో ప్రకటించే అవకాశముందని, ప్రజలందరూ జగనన్న ఏం మెనిఫెస్టో ప్రకటిస్తారో ఆతృతగా ఎదురుచూస్తున్నారని, ప్రజల ఆకాంక్షల మేరకు మెనిఫెస్టో ఉంటుందని భావిస్తున్నామని పేర్కొన్నారు.

**సంగం పర్యటకాభివృద్ధికి ప్రణాళికలు :**

మండల కేంద్రమైన సంగంలో మేకపాటి గౌతమ్ రెడ్డి సంగం బ్యారేజ్, రెండువైపుల కొండలు ఉండడంతో పర్యాటకంగా దీనిని అభివృద్ధిని చేసేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసి కేంద్ర పర్యాటక శాఖ మంత్రికి విన్నవించినట్లు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి తెలిపారు. దాదాపుగా నాలుగు దశాబ్దాలుగా అధ్వాన్నంగా ఉన్న సంగం రోడ్డు పరిస్థితి మన వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో



అభివృద్ధి జరిగి ఈ రోజు ప్రారంభోత్సవం కావడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని, ప్రజలకు చెప్పిన మాట నెరవేరుస్తున్నందుకు సంతోషం ఉందన్నారు. వచ్చే మన ప్రభుత్వంలో సంగం బ్యారేజ్ వద్ద ఘాట్ నిర్మాణం చేపట్టడంతో అధ్యాత్మికాభివృద్ధి చేసి దక్షిణకాశిగా విరాజిల్లే విధంగా చేస్తామని అన్నారు. సంగం వద్దనున్న కొండలను పర్యాటకంగా, హరితవనంగా అభివృద్ధి చేసేలా, ఇక్కడ టూరిజం పార్కు ఏర్పాటు చేసి భక్తులకు, ప్రజలకు పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా విరాజిల్లే విధంగా చూస్తామని, ఇందుకోసం కోట్లాది రూపాయలతో ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేసి అందచేశామని వివరించారు. రానున్న మన ప్రభుత్వంలో వీటన్నింటిని పూర్తి చేసి ప్రజలకు చేస్తామని, ప్రజలందరూ మళ్లీ వైఎస్సార్సీపీని ఆదరించి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని కోరుతున్నామని అన్నారు.

## వేమిరెడ్డి దెబ్బకు.. సోమిరెడ్డి అబ్బా..

- తెలుగుదేశం అభ్యర్థి రూప్ కుమార్.!




నెల్లూరు స్టాఫ్ రిపోర్టర్, మార్చి 7 (శ్రీచక్ర) :

తెలుగుదేశం పార్టీలోకి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి బాధ్యతలు తీసుకోవడంతో జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. జిల్లాలోని కీలకమైన నియోజకవర్గం సర్వేపల్లి కు సంబంధించి ఇప్పటివరకు ప్రాతినిధ్యం వహిస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని ఆ పార్టీ అధ్యక్షుడు ద్వారా పక్కన పెట్టినట్లు సమాచారం తెలుస్తుంది. సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి రూప్ కుమార్ యాదవ్ పేరును ప్రతిపాదనలో పెట్టి ఐవిఆర్ సర్వేను చేయించడం జరుగుతుంది. ఇప్పటివరకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గెలిచిన సందర్భాలు లేవని. మరలా అవకాశం కల్పించిన గెలిచే అవకాశాలు లేవని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధిష్టానానికి నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. దీంతో అధిష్టానం రూపు కుమార్ యాదవ్ పై ఐవిఆర్ సర్వే జరుగుతుందని తెలుస్తుంది. గతంలో తెలుగుదేశం పార్టీ కొనసాగే సమయంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్న సమయమున వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయినాయి. ఆ సమయంలో ఈ జిల్లా నుండి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హవా తగ్గిపోతుందని ప్రభాకర్ రెడ్డి వస్తే తనకు మనుకూడ ఉండదని ఊహించిన ఆయన అడ్డుకట్ట వేసినట్లు తెలుస్తోంది. అదే సమయంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలుగుదేశం పార్టీకి దూరమై నాడని సమాచారం తెలుస్తుంది. ప్రస్తుత తరుణంలో టిడిపి పార్టీలో చేరిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తన హవా సాగిస్తూ ముందుకు నడుస్తున్నాడు ఇదే సమయంలో సోమిరెడ్డికి గతంలో చేసిన పనికి ప్రస్తుతం వేమిరెడ్డి సర్వేపల్లి కి సంబంధించి రూప్ కుమార్ యాదవ్ను తెరపైకి తీసుకువచ్చినట్లు తెలుస్తోంది దీంతో ఆయనకు వ్యతిరేకంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రచారం సాగించవచ్చునని రాజకీయ నాయకులు భావిస్తున్నారు. ఓటరు నిర్ణయాన్ని ఎవరు ఆపలేరని నాయకులు పోయినంతమాత్రాన ఓటర్లు రారని కొంతమంది రాజకీయ నాయకులు చెబుతున్నారు.సర్వేపల్లి నియోజకవర్గం పై ఎలా కొనసాగుతుందో వేచి చూడాల్సి ఉంది.

## వరిలో, నీటి యాజమాన్యం మెలకువలపై రైతులకు అవగాహనా సదస్సు



సైదాపురం, మార్చి 7 (శ్రీచక్ర) :

ఉమ్మడి నెల్లూరు జిల్లా సైదాపురం మండల పరిధిలోని తురిమెర్ల గ్రామ రైతులకు గురువారం నాడు, వరిలో నీటి యాజమాన్యం మెలకువలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారిని హైమావతి విలేఖరుల సమావేశం లో,తెలిపారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ తురిమెర్ల రైతు భరోసా కేంద్ర పరిధిలోని రైతులకు, వరిలోని నీటి యాజమాన్య వనరుల మీద అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. వరి పొట్టదశలో ఉన్నప్పుడు,నీరు ఎక్కువగా పెట్టనవసరం లేదన్నారు.పొలం తడిగా ఉండేలా చూసుకుంటూ, నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు.ఓ మోస్తారు తేమతో నీటిని వాడుకోవాలని రైతులకు తెలిపామన్నారు.రైతులు వరి చివరి దశలో ఉన్నప్పుడు, అరకట్ట మ్యూరెట్ ఆఫ్ పోటాషియం వేసుకోవాలని ఆమె వివరించారు. ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చా కౌసల్యమ్మ దశ దిన కర్మకు హాజరైన కాకర్ల సురేష్



ఉదయగిరి/జలదంకి, మార్చి 7 (శ్రీచక్ర) :

జలదంకి మండలం లోని కమ్మవారిపాలెం గ్రామంలో పచ్చా పెంచలనాయుడు తల్లి అయిన పచ్చా కౌసల్యమ్మ దశ దిన ఖర్మ కార్యక్రమంలో ఉదయగిరి తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఆమె చిత్ర పటానికి నివాళులు అర్పించారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో కలిగిరి మాజీ మండల కన్వీనర్ తాతయ్య పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లిం ఐక్యవేదిక ఉదయగిర అధ్యక్షులు.. షేక్ ఖాదర్ భాష

ఉదయగిరి/వింజమూరు, మార్చి 7 (శ్రీచక్ర) :



నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం ముస్లిం ఐక్యవేదిక నూతన అధ్యక్షులుగా షేక్ ఖాదర్ భాష ను నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను గుర్తించి ఉదయగిరి నియోజకవర్గం అధ్యక్షులుగా పదవి ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ పదవి ద్వారా నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లోని ముస్లిం సోదరులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని పవిత్రమైన ఖురాన్ ని అందరికీ చేరువు చేస్తానని అదే విధంగా వెనకబడిన ముస్లిం సోదరుల వారి అభివృద్ధికి వారి పిల్లల భవిష్యత్తుకి మసీదుల పురోగతికి కృషి చేస్తానని తెలిపారు .ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర ముస్లిం ఐక్యవేదిక పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# నాకు తోడుగా ఉండండి.. మీకు అండగా ఉంటా..!

● జనసేన సైనికులతో ఉదయగిరి టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్

**ఉదయగిరి/వింజమూరు, మార్చి 7 (శ్రీచక్ర) :**

ఉదయగిరి నియోజకవర్గం లోని వింజమూరు మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉమ్మడి తెలుగుదేశం జనసేన అభ్యర్థి కాకర్ల సురేష్ అధ్యక్షతన జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాకు తోడుగా ఉండండి మీకు అండగా ఉంటానని తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. గురువారం నాడు వింజమూరు మండలం బొమ్మరాజు చెరువు సమీపంలోని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం, తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణంలో కాకర్ల సురేష్ జలదంకి కలిగిరి వింజమూరు జనసైనికులతో సమావేశం నిర్వహించారు. గత 45 సంవత్సరాలుగా ఉదయగిరి నియోజకవర్గంలో ఈ ప్రాంత వాసులను ఉపయోగించుకొని రాజకీయంగా ఎదిగి, ఈ ప్రాంతాన్ని ఎడారిగా మార్చారే తప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. నన్ను విమర్శించేందుకు ఏమీ లేకపోవడంతో మేకపాటి రాజగోపాల్ రెడ్డి అమెరికా నుంచి వచ్చాడు అక్కడికే వెళతాడు అనడంలో అర్థం లేదన్నారు. 25 సంవత్సరాలు ఇక్కడే ఉంటానని ఈ ప్రాంత అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం అన్నారు. పేదల గడపలు తొక్కితే వారి జీవన ప్రమాణాలు తెలుస్తాయని, నాయకులతో మాట్లాడి వెళితే వారి బతుకులు మారవు అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చాడని, ప్రతి దానిని తాకట్టు పెట్టారని, రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే మనమందరం కలిసికట్టుగా టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవడమే ఏకైక మార్గమన్నారు. యువ కెరటం నారా లోకేష్ యువగళం ద్వారా ప్రజల కష్టాలు తెలుసుకున్నాడని తెలుగుదేశం అధికారంలోకి వస్తే వారి కష్టాలు తీరుతాయన్నారు. మెట్ట ప్రాంతానికి సాగు త్రాగు నీరు తో పాటు ఈ ప్రాంత వాసులకు ఉపాధి కల్పించడమే నా ఏకైక లక్ష్యం అన్నారు. అదేవిధంగా విద్య వైద్యం కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. వర్గ విభేదాలు పక్కనబెట్టి కలిసికట్టుగా పని చేసి గిరిపై తెలుగుదేశం జనసేన జెండా ఎగరవేద్దామని పిలుపునిచ్చారు. అంతకుమునుకు ఉదయగిరి నియోజకవర్గంలోని జలదంకి మండల కేంద్రంలోని నిమ్మలపల్లి రైస్ మిల్లు సెంటర్ నుండి జనసైనికులు జలదంకి కలిగిరి మీదుగా ట్రస్ట్ కార్యాలయం వరకు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. యువత కేరింతలు కొడుతూ కాకర్ల సురేష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ సాగించారు. అనంతరం నియోజకవర్గ అభ్యర్థి కాకర్ల సురేష్ ను శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిమ్మలపల్లి రామ చైతన్య, తొటెంపుడి రఘు, సింగమనేని అరవింద్, సురేంద్ర, జానీ, అన్వేష్, మాధవ రావు, రామూర్తి, రమేష్, సురేష్,మహీధర్ వింజమూరు జనసైనికులు మండల కన్వీనర్ బండారు సత్యనారాయణ జిల్లెల్ల రాజా సురేష్ కిషోర్ రవి నారాయణ భరత్ మొన్న జ్యోతి మాల్యాద్రి టిడిపి అభిమానులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ :కర్నాటి కొండలరావు



**ఉదయగిరి/వరికుంటపాడు, మార్చి 7 (శ్రీచక్ర) :**

వరికుంటపాడు మండలంలోని జడదేవి జెడ్పీ హైస్కూల్ లో తెలుగు యువత జడదేవి యూత్ అధ్యర్యంలో 10 వ తరగతి విద్యార్థులు కి పరీక్షలు అవసరం అయ్యే కిట్లను అందజేశారు. పరీక్షలకు హాజరు అయ్యే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి కొండలరావు హాజరు అయ్యారు.ఆయన మాట్లాడుతూ తాను చదివిన పాఠశాలకు ఎంతో కొంత సహాయం చేయడం కోసం ఎప్పుడు ముందు ఉంటానని, విద్యార్థులకు మరియు పాఠశాల కి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా కూడా తాను చేయటానికి సిద్దం గా ఉంటానని తెలియచేశారు.ఈ కార్యక్రమం లో జనసేన వరికుంటపాడు కన్వీనర్ పఠాన్ నాయాబ్ రసూల్,తక్కెళ్లపాటి నరేంద్ర, కిషోర్ పులివర్తి,తక్కెళ్ళ పాటి అంకప నాయుడు,శేఖర్ గుర్రం,ఖాజా మస్తాన్,గుర్రం నితీష్,మధు తక్కెళ్ళపాటి, ఈర్ల దినేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తెలుగు యువత సభ్యులకు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్సాహంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు





**జిలుగుమిల్లీ, మార్చి07(శ్రీచక్ర) :**

ప్రతి విద్యార్థి ఉత్తమ విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విచారణ సహాయ గురువులు తంబి అన్నారు. దర్భగూడెం ఎస్. టి ఎస్. పీటర్ అండ్ పౌలు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఆనందోత్సాహాల నడుమఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అమల కుమారి మాట్లాడుతూ..విద్యార్థులు 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు నిర్దేశిత ప్రణాళికలను అనుసరించాలని అన్నారు. పది ఫలితాలు విద్యార్థి భవితను దిశానిర్దేశం చేస్తాయనీ, విద్యార్థి సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయని అన్నారు. లక్ష్యం సాధించడానికి ఏకాగ్రత అవసరమనీ, ఇష్టపడి చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. తదనంతరం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులుసాంప్రదాయ దుస్తులు ధరించి సంస్కృతిక నృత్యాలను, జానపద కళా రూపాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జాల యేసు రత్నం , కొప్పుల వెంకన్న, సిస్టర్స్ ప్రేమలత , అశ్విత, ఫ్యాకల్టీస్ టీచర్స్ పిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గారపాటి చౌదరి ఆధ్వర్యంలో బలివేలో ప్రసాదం పంపిణీ ఏర్పాట్లు

● బలివేలో 80 వేల మంది భక్తులకు మూడు రకాల ప్రసాదాల వితరణకు సిద్ధం

**దెందులూరు, మార్చి07(శ్రీచక్ర) :**



మహాశివరాత్రి సందర్భంగా తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి ఆధ్వర్యంలో విజయరాయి, బలివే తోపాటు పట్టిసీమ, తాడువాయి, కలిదిండి మండలం భోగేశ్వరం గ్రామలలోని శైవ క్షేత్రాల వద్ద పెద్ద ఎత్తున భక్తులకు ప్రసాద వితరణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. విజయరాయి,బలివే లో శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చే 80 వేల మంది భక్తులకు మూడు రకాల ప్రసాదాలను వితరణ చేసేందుకు ఏర్పాట్లు తపన ఫౌండేషన్ ద్వారా పూర్తి చేశామని, పోలవరం మండలం పట్టిసీమ, కలిదిండి మండలం భోగేశ్వరం, జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి లోనీ శైవ క్షేత్రాలకు వచ్చే భక్తులకు మజ్జిగ,మంచినీటి ప్యాకెట్లను కూడా అందిస్తున్నట్లు గారపాటి సీతారామాంజనేయ చౌదరి తెలిపారు.

## నేను సిద్ధం.. మా బూత్ సిద్ధం..

● కార్యక్రమం నిర్వహించిన హెూంమంత్రి తానేటి వనితలి







**ద్వారకాతిరుమల, మార్చి07(శ్రీచక్ర) :**

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయడానికి నేను సిద్ధమని.. బూత్ స్థాయిలో తమ ఏజెంట్లు, కార్యకర్తలంతా సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత తెలిపారు. గోపాలపురం నియోజకవర్గంలో ద్వారకా తిరుమల మండలానికి చెందిన పోలింగ్ బూత్ ఏజెంట్లు, ముఖ్య నాయకులతో ఆమె సమావేశం నిర్వహించారు. బుధవారం రాత్రి స్థానిక కాపు కళ్యాణ మండపంలో ఈ సమావేశం నిర్వహించారు. ట్వంటీ ట్వంటీ ఫోర్.. జగనన్న వన్స్ మోర్ అని హెూంమంత్రి తానేటి వనిత నేను సిద్ధం మా ఊరు సిద్ధం అని నినాదాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా హెూం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. ఎన్నికల్లో బూత్ లెవెల్ ఏజెంట్లు చాలా ప్రధాన పాత్ర పోషిస్తారన్నారు. నకిలీ ఓట్లు, దొంగ ఓట్లు లేకుండా అందరి బాధ్యతతో పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయడానికి నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు కొన్ని జగనన్న ప్రభుత్వం పై కుట్రలు చేస్తున్నాయని, వాటిని ధైర్యంగా తిప్పికొట్టాలని ఏజెంట్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ పరిశీలకులు గన్నమని వేంకటేశ్వరరావు (జీ వీ), మండల స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మండల స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## గ్లాసు లారీ బోల్తా, తృటిలో తప్పిన ప్రమాదం

**మనుబోలు, మార్చి 7 (శ్రీచక్ర) :**



నెల్లూరు జిల్లా మనుబోలు మండలం అక్కంపేట గ్రామం వద్ద గ్లాసు లోడుతో వెళుతున్న లారీ బోల్తా పడ్డ సంఘటన గురువారం నాడు చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే,గూడూరు నుంచి పొదలకూరు కు, గ్లాసు లోడుతో వెళుతున్న లారీ ఒక్కసారిగాబోల్తా పడటంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో లారీ లో ఉన్న, లక్షల రూపాయలు విలువ చేసే అద్దాలు మొత్తం ఒక్కసారిగా పగిలిపోయి, రోడ్డు ప్రక్కన పడిపోయాయి. లారీలో ఉన్న డ్రైవర్ కు, అదేవిధంగా క్లినర్ కు ఎటువంటి ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపారు. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు, స్థానికులు భావిస్తున్నారు. మనుబోలు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## చంచల బాబు యాదవ్‌తో సమావేశమైన తెదేపా శ్రేణులు



**ఉదయగిరి, మార్చి 7 (శ్రీచక్ర) :**

ఉదయగిరి మండలంలోని ప్రధాన పట్టణంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంచల బాబు యాదవ్ గురువారం నాడు ఆయన అతిథి గృహం కు రావడంతో స్థానికంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన వద్దకు చేరుకున్నారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ పరిస్థితిపై అలాగే పలు విషయాలపై నాయకులు కార్యకర్తలు తో చర్చకు వచ్చాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలో అరాచకం తారస్థాయికు చేరిందని అందువలన ప్రతి ఒక్కరు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ మేనిఫెస్టోను ప్రవేశ పెడుతున్న సందర్భంగా ఆ యొక్క పథకాలను ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్త ప్రజల్లోకి విస్తృతంగా తీసుకొని వెళ్లాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుంచి రాష్ట్రంలో అభివృద్ధి అనేది లేకుండా పోయిందని భవిష్యత్తు భావితరాలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకపోవడంతో రాష్ట్రంలోని ప్రజలు వలసలు వెళ్తున్నారని అంతేకాకుండా ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రతిపక్ష నాయకులపై కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారని వేధించడమే లక్ష్యంగా పెట్టుకొని పరిపాలన సాగుతుందని అందుకోసం తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ ఏకమై రాష్ట్రంలో మళ్లీ తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సైనికుల్లాగా పనిచేసి రాష్ట్రంలో మళ్లీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును అసెంబ్లీలో కూర్చుని పెట్టవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బయన్న, మాజీ హాస్పిటల్ చైర్మన్ బొజ్జ నరసింహులు, జి కొండారెడ్డిపల్లి సర్పంచ్ రమణారెడ్డి, సుమన్ యాదవ్ , నల్లి పోగు రాజా, షేక్ సందాని భాష, జల్సా యాదవ్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న ప్రభుత్వంలోనే పేదప్రజలకు సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి





**దెందులూరు, మార్చి07(శ్రీచక్ర) :**

దెందులూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. కొవ్వలి గ్రామంలో ఎస్సీ ఏరియాలో 8.30 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న బోరు మరియు మోటారు పనులకు శంకుస్థాపన చేసి , కళింగపేటలో 1 కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం కళింగపేటలో పలువురు లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. మిచౌంగ్ తుఫాన్ కారణంగా దెందులూరు నియోజకవర్గంలో పంట నష్టపోయిన 4,924 మంది లబ్ధిదారులకు పంట నష్టపరిహారం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాలు పథకాల ద్వారా ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని, వాలంటీర్ వ్యవస్థ, వృద్ధులకు మూడు వేల రూపాయల పెన్షన్, వైయస్సార్ ఆసరా రైతు భరోసా వంటి ఎన్నో పథకాలు ద్వారా అందరికీ లబ్ధి చేయబోతుందని ఈ పథకాలన్నీ ప్రజలకు అందాలంటే మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని గెలిపించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇంటిటి మధులత ,మండల పార్టీ అధ్యక్షుడు కామరెడ్డి నాని, ఏయంసి వైస్ చైర్మన్ కాటి సుధాకర్, జడ్పిటిసి నిట్టా లీలా నవకాంతం, పోతనూరు సర్పంచ్ బోలుల స్వరూప్, కొవ్వలి సహకారం బ్యాంకు ఛైర్మన్ కొమ్మిన రాము తదీతరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా డీవీఆర్ కే చౌదరి

**దెందులూరు, మార్చి07(శ్రీచక్ర) :**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా దెందులూరు నియోజకవర్గానికి చెందిన డీవీఆర్ కే చౌదరికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ స్థానం కల్పించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు రాష్ట్ర అధికార ప్రతినిధిగా అవకాశం ఇచ్చినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మాణిక్యం ఠాగూర్, సి డబ్ల్యూ సి మెంబర్ డాక్టర్ రఘువీరా రెడ్డి, సి డబ్ల్యూ సి మెంబర్ గిడుగు రుద్రరాజు, రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ తులసి రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీలకు చౌదరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పేర్నాడు గ్రామస్తులు ఆవేదన రోడ్డు వేస్తేనే ఓటు వేస్తాం లిఒకే మాట ఒకే బాట లో



**సూళ్లూరుపేట ప్రతినిధి, మార్చి07(శ్రీచక్ర) :**

పేర్నాడు గ్రామంలో "రోడ్డు వేస్తేనే ఓటు వేస్తాము" అనే నినాదం గురించి అన్ని డిపార్ట్మెంట్ అధికారులు రావడం జరిగింది. ఎమ్మార్వో మాకు సపోర్ట్ గా మాట్లాడారు కానీ 4000 ఓట్లు ఆపడం వలన మీకు రోడ్డు రాదు అని చెప్పారు. ఆర్ అండ్ బీ డీఈ మాట్లాడుతూ మేము త్వరలోనే ఫండ్ తీసుకొస్తాము అని చెప్పారు. ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ మేము అంతకుముందు అప్రూవల్ కోసం రిపోర్ట్ పంపాము త్వరలోనే వస్తుంది అని చెప్పారు.

**అందుకు మూడు పంచాయతీ ప్రజలు..**

మేము ఇప్పుడు మ్మెల్యే అభ్యర్థులని నమ్మి మోస పోయామ్ మళ్ళీ ఓట్లు వేసి మోసపోలేము మాకు ఎలక్షన్స్ వద్దు అని చెప్పడం జరిగింది. రోడ్డు వేయకుండా ఓటింగ్ కి వెళ్లలేము సార్ మా సమస్య పరిష్కారం జరిగితేనే ఓటింగ్ అని చెప్పడం జరిగింది.

# షర్మిల రెడ్డిని పార్టీ ఆఫీస్‌లో కలిసిన సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి (ఆశావహులు) ఎంటెక్ బాబు

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి రేసులో ముందడుగు వేస్తున్న ఎంటెక్ బాబు
- సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గా కాంగ్రెస్ అధిష్టానం పరిశీలనలో ఎంటెక్ బాబు

**సత్యవేడు, మార్చి07(శ్రీచక్ర) :**

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం లో తన సామాజిక వర్గంలో మంచి పట్టున్న నాయకుడిగా ,రాజకీయంగా సామాజికంగా ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగిన నేతగా,నాయకుడిగా నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం కు కృషి చేసిన వ్యక్తి గా ప్రజల మన్ననలు పొందుతున్న ఎంటెక్ బాబు . ఈరోజు విజయవాడలో ని కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షురాలు వై యస్ షర్మిల రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆమెకు తెలియజేసారు.పార్టీ కార్యక్రమాలను వేగవంతంగా ,నడిపిస్తూ పార్టీ కి కృషి చేస్తానని షర్మిల రెడ్డి కి తెలిపినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజా పోరాటంలో ముందుకుపోతున్న మీలాంటి నాయకులు ను పార్టీ గుర్తుపెట్టుకుంటుంది అని,విస్తృత ప్రచారాలు చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు.అనంతరం పార్టీ అధిష్టానం ను నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గా అవకాశం కల్పించాలని ఎంటెక్ బాబు కోరినట్లు చెప్పారు.స్పందించిన అధిష్టానం ఎంటెక్ బాబు పేరును పరిశీలనలో పెట్టినట్లు తెలుస్తోంది.



## 9వ తేదీ జరిగే సభను విజయవంతం చేయండి



**గూడూరు, మార్చి07(శ్రీచక్ర) :**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల మేరకు ఈనెల తొమ్మిదో తేదీన శనివారం సాయంత్రం మూడు గంటలకు నెల్లూరులోని వి ఆర్ సి గ్రౌండ్ నందు జరిగే బహిరంగ సభను బిజెపి కార్యకర్తలు అందరూ విజయవంతం చేయాలని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ కోరారు, ఈ బహిరంగ సభకు మధ్యప్రదేశ్ మాజీ శివరాజ్ సింగ్ చౌహన్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, బిజెపి పెద్దలు అందరు పాల్గొంటారని, గూడూరు నియోజకవర్గ మరియు తిరుపతి జిల్లా నుండి కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు, కేంద్రంలో మరొకసారి రాష్ట్రంలో ఒకసారి బిజెపికి అవకాశం ఇవ్వాలని, మూడోసారి కూడా నరేంద్ర మోడీ గారు ప్రధానమంత్రి అవుతారని అదేవిధంగా రాష్ట్రంలో వైసిపి రాక్షస పాలను అంతం చేయాలని బీజేపీకి అవకాశం ఇవ్వాలని అందుకోసం ఈ బహిరంగ సభలో పెద్దలు ఎన్నికలకు ఏ విధంగా సంసిద్ధమవ్వాలో దిశా నిర్దేశం చేస్తారని ఆయన అన్నారు.

## వైసీపీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ముదిరాజ్ ముఖ్యనాయకుల ఆత్మీయ సమావేశం



**కోట, మార్చి07(శ్రీచక్ర) :**

తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర స్థాయి ముదిరాజ్ ముఖ్యనాయకుల ఆత్మీయ సమావేశం రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ కొర్నా వెంకటనారాయణ అధ్యక్షతన ఘనంగా జరిగింది.మొట్ట మొదటగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన బీసీ కమిషన్ లో ముదిరాజ్ యువకులు,విద్యావంతులుమంచివక్త అయిన మారేశం సభ్యుడుగా ఎంపిక చేసినందులకు ముఖ్యమంత్రి జగన్ కు సభ ద్వారా ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి,బీసీ,ఎస్ సి,ఎస్టీ,మైనారిటీ వర్గాలకు ముఖ్యంగా పేదలకు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు మరలా కొనసాగాలంటే వైసీపీ ప్రభుత్వం రావలసిన ఆవశ్యకతను గురించి వివరించడం,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 20లక్షల మంది ముదిరాజ్ ఓటర్లలో అధిక శాతం ఓటర్లు వైసీపీ కు మద్దతు ఇచ్చేటట్లు అందరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరడమైనది.అదేవిధంగా ముఖమైన డిమాండ్లు బీసీ -డి నుండి బీసీ -ఏ కు మార్పు చేయుట,రాజ్యాధికారంలో భాగంగా జనాభా ప్రాధిపతిక ప్రకారం ఎంపీ,ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ పదవులు ముదిరాజ్ లకు కేటాయించుట,ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతి పట్టణ పరిధిలో రాష్ట్రస్థాయి భవనానికి స్థలము కేటాయించి,నిర్మాణానికి నిధులు మంజూరు చేయుట,ప్రభుత్వ స్థలాలలో వున్న వృక్ష సంపద ద్వారా వచ్చే ఫలాలను,ప్రభుత్వ భూములను ముదిరాజ్ లకు కేటాయించుట,రాష్ట్రంలో మత్స్య సంపదనే జీవనాధారంగా చేసుకొని జీవించే ముదిరాజ్ లకు వాటిపై పూర్తి హక్కులు కల్పించుట వంటి అనేక డిమాండ్లను సభకు ముఖ్యఅతిధిలుగా విచ్చేసిన ప్రభుత్వ పెద్దలు,ఎమ్మెల్సీ,ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి,నవరత్నాల అమలు కమిటీ ఉపాధ్యక్షులు నారాయణ మూర్తి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు,రాష్ట్రస్తాయి ముదిరాజ్ ముఖ్యనాయకులు కేశవరం సర్పంచి భర్త,సీనియర్ వైసీపీ నాయకులు శ్రీరామ్ గురుస్వామి,చిట్టేడు సొసైటీ మాజీ చైర్మన్ ఉలవకాయల. ప్రసాద్ లు పాల్గొన్నారు.

## ప్రపంచ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన మట్టం శ్రావణి

**గూడూరు, మార్చి07(శ్రీచక్ర) :**



తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు పక్షపాతి తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఆమె కోరారు ఇంకా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించి గెలిపించాలని తెలిపారు మహిళా సాధికారత తెలుగుదేశం పార్టీలోని సాధ్యమవుతుందని మట్టం శ్రావణి తెలిపారు గూడూరు పట్టణ మహిళలకు మరియు రూరల్ మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు.భారతీయ సంస్కృతిలో మహిళలకు ఎంతో గొప్ప స్థానం ఉంది. ఒక తల్లిగా, ఒక సోదరిగా, ఒక భార్యగా, ఒక స్నేహితురాలిగా మహిళలు పురుషుల జీవితంలో ఎంతో గొప్ప పాత్రను పోషిస్తున్నారు. వారి జీవితాన్ని తమ కుటుంబం కోసం, సమాజం కోసం అంకితం ఇస్తున్నారు. అలాంటి స్త్రీమూర్తులందరికీ గౌరవించేలా మహిళా దినోత్సవం రోజును జరుపుకోవాలి. మహిళా దినోత్సవం స్ఫూర్తిని ప్రతీరోజు కొనసాగించాలి. మీరు కూడా మీ జీవితంలో ఉన్న మహిళలందరికీ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేయండి. స్త్రీ శక్తిని చాటండి.

## 152 అక్రమ మద్యం బాటిల్ పట్టివేత



**గూడూరు, మార్చి07(శ్రీచక్ర) :**

గూడూరు రెండవ పట్టణంలోని కోర్ట్ సెంటర్ సర్కిల్ నందు సెబ్ ఏ ఏ ఎస్ పి జె రమేష్ ఆదేశాల మేరకు గూడూర్ సబ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే విజయ్ కుమార్ దాడులు నిర్వహించారు ఈ దాడులు లలో 152 అక్రమణ మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు కూల్ డ్రింక్ షాప్ యజమానిని రిమాండ్ కి తరలించారు ఈ దాడుల్లో సెబ్ ఎస్ ఐ యమ్. రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ జగన్ సర్కార్ కీలక నిర్ణయం

**అమరావతి :** ఎన్నికల వేళ జగన్ సర్కార్ కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో అమలు చేయని వాటిపై దృష్టి పెట్టింది. అప్పట్లో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు సిద్దమవుతోంది. ఈ క్రమంలో కాంట్రాక్ట్ ఉద్యోగులకు జగన్ ప్రభుత్వం శుభవార్త అందించింది. విద్య, వైద్యశాఖలోని కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు దీనికి సంబంధించిన ఉత్తర్వులను కూడా జారీ చేసింది. ఈ నిర్ణయంతో 2014 కంటే ముందు నుంచి వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు పర్మినెంట్ కానున్నారు. 2014 కంటే ముందు నుంచి ఈ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు దాదాపు 2146 మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరందరినీ రెగ్యూలరైజ్ చేశారు. దీనికి సంబంధించి వైద్యశాఖ స్పెషల్ సీఎస్ కృష్ణబాబు ఇవాళ జీవో జారీ చేశారు.

# మైనారిటీల పక్షపాతి సీఎం జగన్

- ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దు
- మేరిగ మురళీని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందాం
- మైనారిటీలపై చంద్రబాబు వివక్ష వైసీపీ నాయకుల వెల్లడి
- బుడ్డ బెదిరింపులకు భయపడను,దిగజారుడు రాజకీయాలు మానుకో : మేరిగ

గూడూరు, మార్చి07(శ్రీచక్ర) :

ముస్లిం మైనారిటీల పక్షపాతి ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి అని వైసీపీ మైనారిటీ నాయకులు అన్నారు. గురువారం సాయంత్రం గూడూరు సనత్ నగర్లో వైసీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మగ్ధూమ్ మొహిద్దీన్ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి మైనారిటీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ ఎన్ని అడంకులు ఎదురైనా మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్ గా భావించి అన్ని వాగ్దానాలను అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఆదరించిన పార్టీని, ఆత్మీయులను మోసం చేసే నైజం నాది కాదన్నారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేనెలాంటి వాడితో, నా వ్యక్తిత్వం ఏంటో ప్రతిపక్ష నారకులను ఆడిగినా చెబుతారన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తల జోలికి వస్తే వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి సీఎం అయితేనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతాయన్నారు. స్వచ్ఛాంధ్ర ఛైర్ పర్సన్ పొణకా దేవసేనమ్మ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సంతోషంగా జీవించాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమన్నారు. అందుకోసమే వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి గడపగడపకూ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. మైనారిటీలకు సీఎం జగన్ పెద్ద పీట వేశారన్నారు. ఉప ముఖ్యమంత్రితో పాటు, కార్పొరేషన్లు, నామినేటెడ్ పోస్టులు కేటాయించారని గుర్తుచేశారు. వైసీపీ సీఈసీ నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మైనారిటీలు అధిక శాతం దర్జీలు, మెకానిక్ లు, పెయింటర్లు, బేల్దార్లు, కూలీలు అధిక శాతం ముస్లిం లేనన్నారు. దీనిని గుర్తించిన వైఎస్ఆర్ మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. దానిని జగన్మోహన్ రెడ్డి కొనసాగిస్తూ ముస్లింల పక్షపాతిగా నిలిచారన్నారు. జగన్ ను మళ్లీ సీఎంగా మురళీధర్ ను ఎమ్మెల్యేగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వైసీపీ సీనియర్ నాయకులు చేవూరు విజయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలకు వైసీపీ ప్రభుత్వానికి తేడాను మైనారిటీలు గుర్తించాలన్నారు. అందుకనుగుణంగా ముందుకు సాగాలన్నారు. లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ సంక్షేమ ఫలాలు అందించిన జగన్ లాంటి సీఎం దేశంలోనే లేరన్నారు. దేశంలోనే రాష్ట్రంలోని అన్ని కుటుంబాలు లబ్ది పొందిన ఏకైన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. కోట ఎంపీటీసీ, వైసీపీ జిల్లా మైనారిటీ సెల్ సెక్రటరీ మొబీన్ బాష మాట్లాడుతూ మైనారిటీలకు చంద్రబాబు ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో 2,500 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే జగన్న ఐదేళ్ల కాలంలో మైనారిటీలకు 25000 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు సభికుల కరతాళ ధ్వనుల నడుమ ప్రకటించారు. బీసీ నాయకులు నాసిన నాగులు మాట్లాడుతూ మేరిగ మురళిను 50వేల ఓట్ల మెజారిటీతో గెలిపించుకునేందుకు మైనారిటీ నాయకులు కృషి చేయాలని కోరారు. వైసీపీ పట్టణాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో సంక్షేమం ఎన్టీఆర్, వైఎస్ఆర్ తర్వాత అంతకంటే భారీ స్థాయిలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి అన్నారు. వైసీపీ పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు జహీర్, మైనారిటీల పక్షపాతి జగనన్న తొలి జాబితాలోనే ఏడుగురు మైనారిటీలకు అవకాశం కల్పించిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. అనంతరం సుమారు వంద మంది మైనారిటీలు వైసీపీలో చేరారు. మేరిగ మురళీధర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు నాసిన నాగులు, మగ్ధూమ్, తిరుపతి జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి పీ. అజీజ్ ఖాన్, జీ. జలీల్, షేక్ బాబు, హాషిం, అర్షద్, నారాయణ రెడ్డి, పూర్ణ 300 మంది మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.





# జోరుగా బ్రిడ్జి నిర్మాణ పనులు శంకుస్థాపన కిలివేటి సంజీవయ్య



సూళ్లూరుపేట ప్రతినిధి, మార్చి07(శ్రీచక్ర) :

కాలంగి నదిపై బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య. అంచనా విలువ 12 కోట్ల 30 లక్షలు దొరవారిసత్రం మండలం దుప్పల వారి కండ్రిగ కాలనీ వెదురు పట్టు నందు చెంబెడు ఆర్అండ్బీ రోడ్డు నుండి తొగరముడి మీదుగా కాలంగి నదిపై బ్రిడ్జి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య శ్రీ చంగలమ్మ పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ దువ్వూరు బాలచంద్ర రెడ్డి, మరియు దొరవారి సత్రం మండల వైస్ ఎంపీపీ దువ్వూరు గోపాల్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ బ్రిడ్జి నిర్మాణం వలన గ్రామాలకు కనెక్టివిటీ సౌకర్యం కలుగుతుంది. అలాగే ముఖ్యంగా ఈ గ్రామాల్లో ఉన్నటువంటి 500 మంది పైచిలుకు రైతులకు వ్యవసాయ పనుల నిమిత్తం రాకపోకలకు అనువుగా సులభతరంగా ఉంటుందని తెలియజేశారు. ఈ గ్రామ ప్రజలందరూ ఈ యొక్క బ్రిడ్జ్ వలన సులభతరంగా తక్కువ దూరాలతో పట్టణాలకు చేరుకోవచ్చని తెలియజేశారు ఇక్కడ నుంచి శ్రీకాళహస్తి 15 కిలోమీటర్లు అలాగే సూళ్లూరుపేటకు 15 కిలోమీటర్లు ఉంటుందని తెలియజేశారు.




# రామ్‌చరణ్ బర్త్‌డే కానుక

**23న నాయక్ రీ రిలీజ్‌కు సన్నాహాలు**

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ బర్త్ డే కానుకగా ఆయన నటించిన సూపర్ డూపర్ హిట్ చిత్రం నాయక్ రీ రిలీజ్ కానుంది. రామ్ చరణ్ సరసన అందాల భామలు కాజల్ అగర్వాల్ అమలాపాల్ నటించిన ఈ చిత్రానికి వి.వి.వినాయక్ దర్శకత్వం వహించగా, డి.వి.వి.దానయ్య నిర్మించిన సంగతి తెలిసిందే. దాదాపు పన్నెండేళ్ల క్రితం వచ్చిన ఈ చిత్రం అభిమానులతో పాటు ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. ఈ నేపథ్యంలో ఈ చిత్రం రీ రిలీజ్ అయితే మళ్ళీ చూడాలని ప్రేక్షకాభిమానులు కోరుకుంటున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రముఖ నిర్మాత నట్టి కుమార్ ఈ చిత్రాన్ని రీ రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సందర్భంగా నట్టి కుమార్ మాట్లాడుతూ, 'మార్చి 27న రామ్ చరణ్ బర్త్ డేని పురస్కరించుకుని, కాస్త ముందుగా మార్చి 23న ఈ చిత్రాన్ని రీ రిలీజ్ చేస్తున్నాం. ఇందులో రామ్ చరణ్ తన పాత్రకు ప్రాణ ప్రతిష్ట చేశారు. హీరోయిన్లు కూడా పోటీ పడి నటించారు. మిగతా పాత్రధారులు కూడా తమ పాత్రలలో ఒదిగిపోయారు. చిత్రంలో అన్ని అంశాలు ఉన్నాయి. కామెడీకి కూడా పెద్ద పీట వేశారు. తమన్ సంగీతాన్ని అందించిన ప్రతీ పాట హైలైట్ గా ఉంటుంది. ఛోటా కె.నాయుడు సినిమాటోగ్రఫీ ఓ ఆకర్షణగా నిలుస్తుంది' అని అన్నారు.

# సుహాస్ ప్రసన్నవదనం




టాలీవుడ్ నటుడు సుహాస్ వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే అంబాజీపేట మ్యారేజీ బ్యాండు సినిమాతో హిట్ కొట్టిన ఈ హీరో మరో డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ముందుకువస్తున్నాడు. సుహాస్ నటిస్తున్న తాజా చిత్రం 'ప్రసన్నవదనం'. ఈ సినిమాకు అర్జున్ వైకే దర్శకత్వం వహిస్తుండగా.. పాయల్ రాధాకృష్ణ, రాశీ సింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. లిటిల్ థాట్స్ సినిమాస్, అర్హ మీడియా బ్యానర్‌పై మణికంఠ ఏ÷ూ, ప్రసాద్ రెడ్డి ÷ుఖీ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు. ఇక ఈ టీజర్ గమనిస్తే.. సుహాస్ ఈ సినిమాలో ఫేస్ బ్లైండ్‌నెస్ అనే వ్యాధితో బాధపడుతుంటాడు. ఈ వ్యాధి వచ్చిన వారు ఒక వ్యక్తికి సంబంధించి మొహం తప్ప అన్ని గుర్తుపడతారు. అయితే ఈ వ్యాధి ఉన్న సుహాస్‌కు అనుకోకుండా ఒక సమస్య ఎదురవుతుంది. ఇక ఆ సమస్య నుంచి సుహాస్ ఎలా బయటపడ్డాడు అనేది సినిమా స్టోరీ. ఇంట్రెస్టింగ్‌గా సాగిన ఈ టీజర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**